నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శనివారం 3 జనవరి 2026 పేజీలు 8




రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి



# రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ రాజముద్రతో ముద్రిత పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. శుక్రవారం దోనేపూడి గ్రామం వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే ప్రాజెక్టో భాగంగా, కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో రీ-సర్వే పూర్తయిన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో ముద్రించబడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తేనేటీ కృష్ణ ప్రసాద్, మంత్రి అనగాని సత్యప్రసాద్ లు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా భూముల అమ్మకాలు, కొనుగోళ్లు,వారసత్వ బదిలీలు, రోడ్లుకాల్వల నిర్మాణం వంటి మార్పులు జరిగినప్పటికీ, రెవెన్యూ రికార్డులు సమయానుకూలంగా నవీకరణ కాకపోవడం వల్లసరిహద్దుల గందరగోళం,విస్తీర్ణాల తేడాలు, భూవివాదాలు,కోర్టు కేసులు పెరిగాయి. ఈ పరిస్థితిని శాశ్వతంగా పరిష్కరించడానికే రీ-సర్వే ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందన్నారు. ప్రపంచ బ్యాంక్, నీతి ఆయోగ్ అధ్యయనాల ప్రకారం దేశంలో పెండింగ్ కేసుల్లో దాదాపు రెండు మూడవ వంతు భూమి వివాదాలే కావడం,సగటున ఒక్కో కేసు 20 సంవత్సరాల వరకు నడవడం గమనార్హం. ఇది రైతు జీవితం, రాష్ట్ర అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వినోద్ కుమార్, జెసి భావన ఆర్డీవో రామలక్ష్మి, వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూర్ణ కుమారి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూదన్ ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, మండలాధికారులు,మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్కూల్ బస్సు కిందపడి చిన్నారి మృతి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్:ఇంకొల్లు శ్రీ గౌతమి స్కూలు బస్సు ముందు చక్రం కింద పడి పొంగి ఓంకార్ (5) అనే చిన్నారి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఇంకొల్లు ఎన్.ఎస్.ఎల్ టెక్స్‌టైల్ ఆవరణలో సోమవారం చోటు చేసుకుంది. రోజూ లాగే విద్యార్థులను బడికి ఎక్కించుకునేందుకు ఎన్.ఎస్.ఎల్ మిల్లు ఆవరణలోకి శ్రీ గౌతమి బస్సు వచ్చింది. పిల్లలను బస్సులో ఎక్కించుకొని మలుపు తిప్పే క్రమంలో ఓంకార్ అంగన్‌వాడీ బడిలో చదువుతున్నాడు. లాలీపాప్ కొనుక్కొని క్యాంటిన్ నుండి వస్తున్న ఓంకార్‌ను బస్సు ఢీ కొట్టి పై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ దృశ్యం అందిరిని కన్నీళ్ళు పెట్టించింది. మిల్లులో పని చేస్తున్న రమేష్ కుటుంబం చాలా కాలంగా క్వార్టర్స్‌లోనే నివాసం ఉంటున్నాడు. కొడుకు మృతి చెందటంతో కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రమాద విషయం వెలిసిన వెంటనే ఎస్సై జి.సురేష్ తన బృందంలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బస్సు టి.డబ్ల్యు. 9856 డ్రైవర్ సుబ్బారావును అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చీరాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



## ఈ-ఆటోను ప్రారంభించిన ఎంపిడివో

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దేవరపల్లి గ్రామ పంచాయతీకి చెత్తను సేకరించడానికి నూతనంగా మంజూరైన ఈ ఆటోను ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ శుక్రవారం ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఈ ఆటోను అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎంపీడీవో తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా రూ 3.5 లక్షలతో మంజూరైన ఈ ఆటోను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఆటో తాళాలను ఎంపీటీసీ కు అందజేశారు. అనంతరం ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ గృహాలనుండి వచ్చే వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా తడిచేత్త పొడి చెత్త వేరు చేసి పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి గ్రామం సర్పంచ్ కొరిటాల సురేష్, ఎంపీటీసీ కాపు రవి, డిప్యూటీ ఎంపీడీవో జి ఎస్ డబ్ల్యూ ఎస్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని, ఏ ఓ.శకుంతల, పంచాయతీ కార్యదర్శి పి.చంద్రకాంత్, ముప్పాళ్ళ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.



## అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న సూర్య దినపత్రిక

నగరం, మేజర్ న్యూస్: ప్రజల మన్ననలను పొందిన సూర్య దినపత్రిక అతి కొద్ది కాలంలోనే అందరికీ ఆదర్శంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండల కేంద్రమైన నగరంలో నేటి దినపత్రిక సూర్య 2026వ సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల తహశీల్దారు జి. నాంచారయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ బి. భార్గవ్, మండల విద్యాశాఖాధికారి ఘంటా వీరాంజనేయులు, డిప్యూటీ తహశీల్దారు మోహనరావు, ఎఎస్ఐ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.





## బీసీకాలనీలో వృద్ధుడి దారుణహత్య



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా బేస్తవారపేట మండలంలోని బీసీ కాలనీలో ఓ వృద్ధుడు దారుణ హత్యకు గురైన సంఘటన స్థానికంగా శుక్రవారం కలకలం రేపింది. ఓ అద్దె ఇంటిలో నివాసముంటున్న టువంటి బయ్యపు కృష్ణ(68)మృతదేహం రక్తపు మడుగులో కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే మార్కాపురం డిఎస్పి నాగరాజు కంభం సిఐ మల్లికార్జున, బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. శరీరంపై తీవ్ర గాయాలు ఉండటంతో హత్య జరిగినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. అదే అదే ఇంటిలో నివాసము అంటున్నటువంటి వ్యక్తి హత్య చేసి ఉండొచ్చు అని పోలీసుల అనుమానిస్తున్నారు. హత్యకు కారణాలు ఇంకా స్పష్టత రావాల్సి ఉందని అదే రూమ్‌లో ఉన్న మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని ఆ వ్యక్తినీ అదుపులోకి తీసుకుంటే పూర్తి వివరాలు రావచ్చని మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. పూర్తి వివరాలు పోలీస్ విచారణలో తెలియాల్సి ఉంది. మ ృతుడి తమ్ముడు అల్లూరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కంభం వైద్యశాలకు తరలించారు.

## రూ.10 వేలు ఆర్థిక సాయం చేసిన దద్దాల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉసుళ్ళ పల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త కొదమల జకరయ్య ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ అయ్యి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైయస్‌ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మండల పార్టీ నాయకులతో కలిసి జకరయ్యను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని, పలు జాగ్రత్తలు చూసించి త్వరగా కోలుకోవాలని దద్దాల నారా టయణ యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యక్కంటి శ్రీనివాసరెడ్డి,గాయం బలరా టమిరెడ్డి, సానికొమ్ము తిరపతిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, భవనం కృష్ణారెడ్డి, వేసుపోగు గురుప్రసాద్, తెల్లగడ్డం వెంకట్రావు, మద్ది తిరుపతయ్య, కస్తాల బాలా జీ, గుంటకు రమణారెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, రుద్రపాటి శోభా సాల్మన్ రాజ్,కలికాయి నారా యణ, మల్లెల వెలుగొండయ్య, కేతబోయిన వెం కటకాశయ్య, టి.రాజారెడ్డి, బలసాని యహెూ షువ, బి.సురేష్, మల్లెల రాకేష్, చక్రవర్తి, మత్తయ్య, మోజస్, కొదమల ప్రసన్న, ఆమోసు, రవి, ఇశ్రాయేలు, దారా పెద్దరామయ్య పాల్గొన్నారు.

## కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తుమ్మలచెరువు గ్రామ సచివాలయం వేదికగా రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో పార్టీ నాయకుల చిత్రాలతో ఉన్న పుస్తకాల స్థానంలో, ప్రస్తుతకూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన నూతన పాసుపుస్తకాలను రైతులకు అందజేస్తోంది. జగన్నాధపురం రెవిన్యూ పరిధిలో రీ-సర్వే పూర్తయిన రైతులకు ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తర్లుపాడు తహసీల్దర్ కేకేకిషోర్ కుమార్, టీడీపీ నాయకులు తంగిరాల అనిల్ ఈకెవైసి ప్రక్రియ పూర్తి చేసుకున్న 318 మంది రైతులకు ఈ సందర్భంగా పుస్తకాలు అందజేశారు. గతంలో వివాదాస్పదంగా మారిన రాజకీయ చిత్రాలను తొలగించి, ప్రభుత్వ అధికారిక ముద్రతో పుస్తకాలను ఇవ్వడంపట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని మిగిలిన గ్రామాల్లోనూ వరుసగా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జంగంరెడ్డిపల్లి, కందలపల్లి, కారుమానుల్లి, పత్తేపురం, సూరేపల్లి, ఆదివారం మినహాయించి, మిగిలిన అన్ని రోజుల్లో ఆయా గ్రామాల్లో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయడం జరుగుతుంది. కార్యక్రమంలో విఆర్ఓ కాశీశ్వరరెడ్డి, టిడిపి నాయకులు పెద్దిరెడ్డి, ముక్కెర, కాశయ్య, ముక్కెర అశోక్, రైతులు పాల్గొన్నారు.



## చీరాలలో ప్రజాదర్బార్

చీరాల రూరల్ న్యూస్‌ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ప్రజల నుంచి సమస్యల వినతులను స్వయంగా స్వీకరించారు. మొత్తం 130కు పైగా అర్జీలు అందగా, వీటిలో ఇంటి నిర్మాణాలు, ఇంటి స్థలాలు, పింఛన్లు తదితర సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో AMC చైర్మన్ కౌతువరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలతతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

చీరాల రూరల్ మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల మండలంలో శ్రీ స్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య శుక్రవారం తెలుగుదేశం చీరాల నియోజకవర్గ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## గర్ల్స్ హైస్కూల్‌కు బెంచీలు విరాళం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పాల్ ల్యాబ్‌ల ద్వారా విద్యార్థులు ట్యాబ్‌ల సహాయంతో తెలుగు, ఆంగ్లం, గణిత విషయాల్లో మెరుగైన నైపుణ్యాలు సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో పాల్ ల్యాబ్ అవసరాల కోసం అంజనీ కుమార్ రూ. 1,25,000 విలువైన 25 బెంచీలను బహుకరించారు. 1908లో పాఠశాల నిర్మాణానికి కీర్తిశేషులు పరణం బాలా జీరావునాయుడు, సావిత్రిదేవి స్థలం దానం చేసినట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు, అక్కబావలు కె. నరసింహారావు ప్రమీలాదేవి జ్ఞాపకార్థం ఈ విరాళం అందించినట్లు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

మార్కాపురం కొత్త జిల్లా అభివృద్ధిపై సరికొత్త ఆశలు చిగురుస్తున్నాయి. అభివృద్ధి పథంలో శరవేగంగా ముందుకెళుతున్న కూటమి ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లా ఏర్పాటులో అత్యంత కీలక ముందడుగు వేసింది. ప్రజలకు చేరువగా పాలన, సమర్ధంగా పథకాల అమలు, పేదరిక నిర్మూలన, పటిష్ఠ పర్యవేక్షణ లక్ష్యాలతో ప్రభుత్వం మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసింది. తద్వారా పాలనలో మరింత పారదర్శకతకు ఈ పరిణామం భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో అధికార పార్టీ నేతలు ఉండడం బలం చేకూరుస్తుంది. ఐదేళ్లగా అధికారంలో ఉన్న వైసీపీ హయాంలో అభివృద్ధి కంటే అవినీతి, అక్రమాలే అడ్డగోలుగా కొనసాగించిన నేపథ్యంలో ఆయా నియోజక వర్గాలలో అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తుండడంతో రానున్న రోజుల్లో మంచి జరగడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి, పాలనను ప్రారంభించింది. రానున్న రోజుల్లో మార్కాపురం జిల్లాకు నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వరదలా వచ్చే అవకాశం లేకపోలేదని జిల్లా ప్రజలు భారీ ఆశలు పెట్టుకున్నారు.

# మార్కాపురం జిల్లాకు రాజయోగం

సూర్యప్రతినిధి, ఒంగోలు

## అభివృద్ధిపై చిగురిస్తున్న ఆశలు

## యర్రగొండపాలెం మినహా అన్నిచోట్ల టిడిపి ఎమ్మెల్యేలే..

## నియోజకవర్గాలపై దృష్టి సారించిన ఎమ్మెల్యేలు




మార్కాపురం జిల్లా అభివృద్ధిపై సరికొత్త ఆశలు చిగురుస్తున్నాయి. ఐదేళ్లగా అధికారంలో ఉన్న వైసీపీ హయాంలో అభివృద్ధి కంటే అవినీతి, అక్రమాలే అడ్డగోలుగా కొనసాగించిన నేపథ్యంలో ఆయా నియోజకవర్గాలలో అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తుండడంతో రానున్న రోజుల్లో మంచి జరగడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి, పాలనను ప్రారంభించింది. రానున్న రోజుల్లో మార్కాపురం జిల్లాకు నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వరదలా వచ్చే అవకాశం లేకపోలేదని జిల్లా ప్రజలు భారీ ఆశలు పెట్టుకున్నారు. కొత్త జిల్లా మార్కాపురానికి నిధుల కోటాయింపులో ప్రాధాన్యత ఉండే అవకాశం ఉంది. ఈ క్రమంలో జిల్లాకు నిధులు వచ్చే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లాకు చాలా చరిత్ర ఉంది. ఒకప్పుడు రాయలసీమలో అంతర్భాగంగా ఉన్న మార్కాపురం 1970లో జరిగిన జిల్లాల పునర్విభజనలో ప్రకాశం జిల్లాలో కలిసింది. అలా రాయలసీమ నుంచి వేరుపడిన మార్కాపురం ప్రాంతం జిల్లా కేంద్రం ఒంగోలుకు సుదూరంగా ఉండటం వల్ల అభివృద్ధిలో వెనుకబడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంతేకాకుండా నల్లమల అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న మార్కాపురం భౌగోళికంగా భిన్నంగా ఉంటుంది.

రాయలసీమ నుంచి వేరుపడిన ప్రాంతం కోస్తా సంస్కృతిని అలవాటు చేసుకోలేక ఇబ్బందికరంగా ఇన్నేళ్లు నెట్టుకొచ్చిందని అంటున్నారు. మార్కాపురాన్ని 'ఉద్యమాల పురిటిగడ్డ' అని అంటారు, ఎందుకంటే ఇది అనేక ఉద్యమాలకు కేంద్రంగా ఉంది, ముఖ్యంగా జిల్లా సాధన వంటి ఉద్యమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. గతంలో మార్కాపురం జిల్లా చేయాలంటూ రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టారు. అదే ఇక్కడి నాయకుల ఐక్యతకు అద్దం పడుతోంది. మార్కాపురం జిల్లా సాధన సమితి పేరుతో పార్టీలకతీతంగా ప్రజలు ఐక్య కార్యాచరణతో ఆందోళన చేపట్టారు. కొన్నినెలల పాటు ఉద్యమం సాగింది. సాగర్ కుడి కాలువ ఈ ప్రాంతం మీదుగా ప్రవహిస్తున్నా, నీటిని అనుసంధానం చేసే ప్రక్రియ నేటికీ జరగలేదు. త్రిపురాంతకం మండలం దూపాడులో సమ్మర్ స్టోరేజీల పేరుతో రెండు చెరువులు ఏర్పాటు చేసినా అవి మార్కాపురం ప్రజల దాహార్తిని పూర్తిస్థాయిలో తీర్చడం లేదు. కనీసం వాన నీటిని ఒడిసి పట్టుకొని నిల్వ చేసుకునే పరిస్థితి ఎవ్వరికీ తట్టకపోవడం దురదృష్టకరం. చెరువులకు పొరపాటున నీళ్లు వచ్చినా స్థానిక నీటిసంఘాల కమిటీలు, వాటి రాజకీయ వారసులు చేపలు పెంచుతారు, ఆపై నీళ్లను ఎండగట్టి కాసులు నింపుకుంటారు. ఎండాకాలంలో నీటి ఎద్దడిని సృష్టించి అవే చెరువుల్లో బోర్లు వేసి నీటి వ్యాపారాలు చేసుకుంటారు. ఇటువంటి పరిస్థితుల్లో కొత్త జిల్లాగా రూపాంతరం చెందడంతో ఆ సమస్యలనీ పరిష్కారం అవుతాయని ఈ ప్రాంత ప్రజలు ఎంతగానో ఆశపడుతున్నారు.

### ఎంపిగా మాగుంట...

ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డి కేంద్ర ప్రభుత్వంలో ఉన్నారు. ఆయన సుదీర్ఘ రాజకీయ అనుభవం గల నాయకుడు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన మాగుంట కుటుంబం మార్కాపురం ప్రాంత ప్రజలతో విడదీయరాని బంధం ఏర్పడింది. ప్రకాశం ప్రజల బంగారు భవిష్యత్తు కోసమే మాగుంట కుటుంబం ఇక్కడికి వచ్చారా అన్నట్లు ఉంది. దీంతో కేంద్రం లోని ఢిల్లీ స్థాయిలో ఆయనకున్న పరిచ యాలతో మార్కాపురం కొత్త జిల్లాకు మరిన్ని నిధులు తీసుకొస్తారని ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

### ఇక ఎమ్మెల్యేలుగా...

ఇక జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో యర్రగొండపాలెం మినహా, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి నియోజక వర్గాలలో అన్నిచోట్ల టిడిపి అభ్యర్థుల గెలుపొందడం, పైగా ఎమ్మెల్యేలంతా సీనియర్లు కావడం, అందరూ కలిసికట్టుగా జిల్లాకు నిధులు తీసుకోవచ్చేందుకు ముందుంటారని జిల్లా ప్రజలు ఎదురు చూస్తున్నారు. పైగా తమ నియోజకవర్గాల్లో శాశ్వతంగా గుర్తుండి పోయే విధంగా అభివృద్ధి చేసుకోవాలని సంకల్పిస్తూ ప్రజల్లో గుర్తింపు కోరుకుంటుండడంతో గెలిచిన నాటి నుంచే వ్యూహాత్మకంగా జిల్లాకు నిధులు తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి

## రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర, కలెక్టర్







కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం కనిగిరి నియోజకవర్గం పి.సీ.పల్లి మండలం చౌటగోగులపల్లి గ్రామంలో మంత్రి స్వామి, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కలెక్టర్ పి.రాజాబాబు రైతులకు కొత్త పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో భూహక్కులకు సంబంధించి 21 లక్షల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుందన్నారు. రీ సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో కొత్తగా రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదార్ పాసు పుస్త కాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. భూమి హక్కులకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకం రైతులకు హక్కుగా ప్రభుత్వం కల్పించిందన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు పాసు పుస్తకాలపై వ్యక్తిగత ఫోటోలను ముద్రించి రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు సమస్యలను పరిష్క రించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో రీ సర్వే చేపట్టి పారదర్శకంగా రైతులందరికీ పట్టాదార్ పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగు తుందని చెప్పారు. పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే రైతులకు సంబంధించి న భూముల వివరాలు, హద్దులు వెంటనే తెలుసుకోవచ్చునని చెప్పారు. రాష్ట్రంలో రైతులు సంబంధించి 22ఏ నిషేధ జాబితాలో ఉన్న 5 రకాల భూములను తొలగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇనాం భూములు, అసైన్మెంట్ భూములు నిషేధిత జాబితా నుండి తొలగించడానికి ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకో బోతుందని చెప్పారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు పారదర్శకంగా సేవలందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రైతుల ఆస్తులపై నమ్మకం కలిగే విధంగా ప్రభుత్వం పాస్ పుస్తకాల మీద రాజముద్ర వేసి



పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. భూములకు సంబంధించి భవి ష్యత్తులో సమస్యలు రాకుండా నూతన టెక్నాలజీని ఉపయోగించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ భూములకు సంబంధించిన పట్టాదారుపాస్ పుస్తకాలు రైతులకు హక్కుగా ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో రెవెన్యూ సమస్యలు పరిష్క రించడానికి ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పీ.జీ.ఆర్.ఎస్‌లో రెవెన్యూ క్లినిక్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. గ్రామంలో 322 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర మంత్రి స్వామి, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర,, కలెక్టర్ పి.రాజాబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్.ఇ వరలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మణనాయక్, కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి కృష్ణ, తహసీల్దార్ ఉషా తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
నేడు ఒంగోలు పార్లమెంట్
టీడీపీ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం
చేయుచున్న కనిగిరి శాసనసభ్యులు
డాక్టర్ ముక్కు
ఉగ్రనరసింహారెడ్డి గారికి
మా హృదయపూర్వక
శుభాభినందనలు...
నారపురెడ్డి శ్రీనివాసరెడ్డి
క్లస్టర్ ఇన్‌ఛార్జి, కనిగిరి మండలం
కమతం వెంకటేశ్వరరెడ్డి
లింగారెడ్డిపల్లి


డా॥ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి
ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు,
శాసనసభ్యులు, కనిగిరి
ప్రమాణస్వీకార
మహోత్సవ
శుభాకాంక్షలు
చీకటి వెంకట సుబ్బయ్య
ప్రకాశం జిల్లా
టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు
చీకటి వినయ్ కుమార్
పాపిరెడ్డిపల్లి గ్రామం,
హనుమంతునిపాడు మండలం
ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులుగా
నేడు ప్రమాణస్వీకారం చేయుచున్న
కనిగిరి శాసనసభ్యులు
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారికి
ప్రకాశం జిల్లా టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా
ప్రమాణస్వీకారం చేయుచున్న మా పెదనాన్న
శ్రీ చీకటి వెంకట సుబ్బయ్య గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు


శుభాభినందనలు
నేడు ఒంగోలు పార్లమెంట్
తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా
ప్రమాణస్వీకారం
చేయుచున్న కనిగిరి శాసనసభ్యులు
డా॥ ముక్కు
ఉగ్ర నరసింహారెడ్డి గారికి
విచ్చేయుచున్న రాష్ట్ర మంత్రులకు, శాసనసభ్యులకు,
కూటమి ప్రభుత్వ అతిరథ మహారథులకు,
కార్యకర్తలకు మా స్వాగత సుమాంజలి....
స్వర్గీయ శ్రీ బొల్లా మాల్యాద్రి చౌదరి గారు
తేది : 3-01-2026
శనివారం సా॥ 5 గం॥లకు
వేదిక :
ఎస్.జి.వి.ఎస్. ఫంక్షన్ హాల్
సౌత్ బైపాస్‌రోడ్, ఒంగోలు
బొల్లా నరసింహారావు
తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు
పామూరు (మం)


ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
నేడు ఒంగోలు పార్లమెంట్
తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం
చేయుచున్న కనిగిరి శాసనసభ్యులు
డా॥ ముక్కు
ఉగ్ర నరసింహారెడ్డి గారికి
విచ్చేయుచున్న రాష్ట్ర మంత్రులకు,
శాసనసభ్యులకు, కూటమి ప్రభుత్వ
అతిరథ మహారథులకు,
కార్యకర్తలకు మా స్వాగత సుమాంజలి....
శ్రీ కందుల నారాయణరెడ్డి గారు
శాసనసభ్యులు, మార్కాపురం
కామసాని రామిరెడ్డి
కాంట్రాక్టర్, నాగరాజుకుంట గ్రామం,
కొనకనమిట్ల (మం)
శ్రీ డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు,కనిగిరి
ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు
తేది : 3-01-2026 శనివారం
సాయంత్రం : 5-00 గం॥లకు
వేదిక : ఎస్.జి.వి.ఎస్. ఫంక్షన్ హాల్
సౌత్ బైపాస్‌రోడ్, ఒంగోలు

## ఎస్పీకి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుకు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. దామచర్ల వెంట పార్టీ నేతలు ఉన్నారు.

## శ్రీహర్షిణీ ఇంజనీరింగ్ కళాశాలలో న్యూయర్ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ హర్షిణి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాలలో నూతన సంవ త్సర వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. శ్రీ హర్షిణి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాల, ఏడుగుండ్లపాడులో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థుల ఉత్సాహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా కళాశాల ప్రాంగణం ప్రత్యేక అలంకరణలు, నూతన సంవ త్సర శుభాకాంక్షల బ్యానర్లు, సంగీత కార్యక్రమాలతో పండుగ వాతావరణాన్ని సంతరించు కుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ గోరంట్ల రవి కుమార్, డైరెక్టర్ జి.హర్షిత్, సెక్రెటరీ, కరెస్పాం



డెంట్ గోరంట్ల కవిత, వైస్ ప్రిన్సిపాల్ డా. కె.సుధీర్ చక్రవర్తి, విభాగాధిపతి పి.శ్రీదేవి, పరిపాలనా అధికారి జె.యన్.సురేశ్ కుమార్‌లతో పాటు అధ్యాపకులు, సిబ్బంది సభ్యులు రాము, ఆశిర్, పవన్, రఫీ, సుల్తానా, ఉమాదేవి, శిరీష, పర్వీన్, అనురాధ, పవని, మణికంఠ హాజరై విద్యార్థులకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఏపి రియల్ ఎస్టేట్స్ ఎజెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా హేమంత్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్స్ ఎజెంట్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా కల్లగుంట హేమంత్ నియమితులైయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు విన్నకోట సురేష్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పలు విషయాలు సూచించారు.రియల్ ఎస్టేట్ ఎజెంట్స్ సమస్యలు పట్ల అవగాహనా కలిగి ఎజెంట్స్ సమస్యలు అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నీ వంతు కృషి చేయాలని, జిల్లాలో అసోసియేషన్ బలోపేతం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు హేమంత్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు విన్నకోట సురేష్‌కి ధన్యవాదములు తెలియజేశారు. నా యందు నమ్మకం ఉంచి నాకు ఈ పదవి ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని నిలబెడతనాని జిల్లాలో అసోసియేషన్ పూర్తిస్థాయి కమిటీ వేసి బలోపేతం చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పచ్చిపులుసు రవి కుమార్, రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## మర్రిపాలెంలో 'పొలం పిలుస్తోంది'




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని మర్రిపాలెం గ్రామంలో వ్యవసాయశాఖ వారు మేలైన యాజమాన్య పద్ధతులుపై పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని జొన్న పంటలో ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. అలాగే నానో యూరియా గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి చైతన్యకుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు పరిపూర్ణ, ఎన్జీవో ప్రతినిధి ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.





# రాజముద్రతో నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు

### తక్కెళ్ళపాడులో కమ్యూనిటీ హాలు ప్రారంభించిన మంత్రి రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నియమాలు ఉల్లంఘించి పట్టాదారు పాసుపుస్తకాలపై తన బొమ్మను వేసుకొని జగన్ తుగ్లక్ పాలన చేశాడని, దాన్ని సరి చేస్తూ కూటమి ప్రభుత్వం 21 లక్షల మందికి రాజముద్రతోకొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్ర వారం మండలంలోని తూర్పు తక్కెళ్ళపాడు గ్రామ ఎస్సీ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ను మంత్రిగొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, తూర్పు తక్కెళ్ళపాడు గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు రూ10లక్షలతో కాంపౌండ్ వాల్ కూడా నిర్మించామని, రూ20 లక్షలతో సిమెంట్ రోడ్లు కూడా వేసామని, మరికొన్ని సిమెంట్ రోడ్లు వేయడానికి 20 లక్షల రూపాయల సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. మంచినీటి పథకానికి అవసరమైన డబ్బులు కూడా సిద్ధంగా ఉన్నాయని, త్వరలో ఈ సమస్యను పరిష్కారం చేస్తామని అన్నారు. పి4 ద్వారా అనేక సంస్థల నుండి నిధులు సేకరించి వాటి ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామని, అసమానతలు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నామని, సిఎస్ ఆర్ గ్రాండ్ ద్వారా అద్దంకి నియోజకవర్గం లో 20 కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే తూర్పుతక్కెళ్ళపాడు గ్రామంలో 20లక్షల రూపాయల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మించినట్లు ఆయన చెప్పారు పక్కా గృహాల నిర్మాణం కోసం కొంతమంది అడుగుతున్నారని పునాది వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటిని మంజూరు చేయాలని అధికారులను రవికుమార్ ఈ సందర్భంగా ఆదేశించారు. అద్దంకిని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా మార్చాలని, అద్దంకిలో ఎలక్ట్రిసిటీ డి ఈ కార్యాలయం కావాలని 2012 సంవత్సరం నుండి అడుగుతున్నానని, కిరణ్ కుమార్ రెడ్డి గవర్నమెంట్‌లో ఎలక్ట్రిసిటీ డిఈ కార్యాలయం వచ్చిందని, రెవెన్యూ డివిజన్ కేంద్రం మాత్రం రాకపోవటం వలన అప్పటినుండి దాని కోసం పోరాడుతూనే ఉన్నానని, చంద్రబాబు నాయుడు కృషి కారణంగా అద్దంకి రెవెన్యూ డివిజన్ అయిందని, దీనికి ఈ నియోజకవర్గ ప్రజల తరఫున చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అద్దంకి ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాలు రాజముద్రలతో ప్రింట్ చేసి ఇస్తున్నామని చెప్పారు. తాసిల్దార్ సింగారావు మాట్లాడుతూ ఇప్పటివరకు రీ సర్వే జరిగిన అలవలపాడు, చందలూరు, తూర్పు కొప్పెరపాడు, రేణింగవరం, కోటపాడు, గ్రామాలకు చెందిన రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇస్తున్నామని, పాత పుస్తకాలను రిటర్న్ చేయాలని చెప్పారు. అనంతరం రేణింగవరం రైతులకు మంత్రి గొట్టిపాటి కొత్త పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న,తాసిల్దార్ సింగారావు, ఎంపీడీవో స్వరూప రాణి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, బాచిన సురేష్, పిచ్చిరెడ్డి, , ఓబుల్ రెడ్డి, కెవి సుబ్బారావు,పాలపర్తి జకరయ్య, గొట్టిపాటి కాజా స్వామి, దేవిద్రాజు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు అండగా చంద్రన్న

**ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత**

**80 మందికి రూ.92.42 లక్షలు సీఎం రిలీఫ్ మంజూరు**

**లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి**



టంగుటూరు, మేజర్‌న్యూస్: పెద్దఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 80 మంది లబ్ధిదారులకు రూ.92 లక్షల 42 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందరరేగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 1360 మంది లబ్దిదారులకు 10 కోట్ల 92 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. పెద్దఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేస్తూ పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ రోజు రైతులకు కొత్త పట్టాదారుపాస్ పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పొలం ఎక్కడ ఉందో జియో టాగింగ్ చేసి చూపించే విధంగా చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పేదల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు.






ఒంగోలు నగరంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం జరిగిన జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత్ పరిషత్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు.

# రైతులకు పాసు పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం కొ త్తగా ముద్రించిన పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం పాల్గొన్నారు. మండలంలోని చాగొల్లు గ్రామంలో ఎమ్మెల్యే 660 మంది రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న పాసు పుస్తకాల్లో తప్పులు కనిపిస్తున్నాయని, రెవిన్యూ అధికారులు ప్రతిరోజు కొంతమంది రైతులను పిలిపించుకుని వారి సమస్యలు పరిష్కరిం చాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆఫీసుకు వచ్చాం, సాయంత్రానికి వెళ్ళాం అన్నట్టు సిబ్బంది వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరిం చారు. ఇప్పుడున్న సమస్యలన్నీ జగన్ హయాంలో చేసిన రీసర్వే వల్లే వచ్చాయని ఎమ్మెల్యే విమర్శించారు. రైతులు,వారి కుటుంబాల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో చెరువులు, పంట కాలువల రిపేర్లకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలి పారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై ప్రజలు అర్జీల రూపంలో ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ బి.సురేష్ డిప్యూటీ తహసిల్దార్ సిహెచ్ పద్మావతి, అగ్రికల్చర్ అధికారి విజయకుమార్, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, తమ్మినేని శ్రీనివాసులు, వర్దినేని శ్రీనివాసులు, రావిపాటి మహేష్, వల్లూరి వెంకట రమణయ్య, కడియాల సుబ్బారావు, కారసాల శ్రీనివాసులు, తమ్మినేని నరసింహ నాయుడు,కంచర్ల వెం కటేశ్వర్లు, మండాడి రాములు గుంజి వెంకయ్య,గంజి సు బ్బారావు పోలుబోయిన శ్రీనివాసులు, అమ్మనబ్రోలు రమేష్, మాధవ ఓగుబోయిన యానాది వెంకటరామ రాజు, ఎందేటి శ్రీను, వాయల శ్రీనివాసులు, వెంకట చలపతి రావు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు హక్కులకే ప్రభుత్వ ముద్ర

పీసీపల్లి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రీ సర్వే ప్రాజెక్ట్ రైతులకు నిజమైన భద్రతను కల్పించే అడుగు వేసిందని కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పామూరు మండలంలోని బలిజపాలెం గ్రామ సచివాలయం ప్రాంగణంలో రైతులకు ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మండల తహసిల్దార్ రామచంద్రు ని వాసు దేవరావుతో కలిసి కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి రైతుకు జీవనాధారం ఆ భూమిపై స్పష్టమైన హక్కు కల్పించడమే అని రీ సర్వే ద్వారా భూవివాదాలకు తావులేకుండా రైతు నిశ్చింతగా సాగు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుటందన్నారు. ఇర్రి కోటిరెడ్డి, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలకు త్వరలోనే పరిష్కారం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగు టదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అర్జీదారుల నుండి తీసుకున్నారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.




## ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజును శుక్రవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పేదలకు సాయం అందించడంలో చంద్రబాబుది ప్రథమస్థానం





రేపల్లె, మేజర్‌న్యూస్: పేదలను ఆపదలో నేనున్నానని అందుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో 66 మంది లబ్ధిదారులకు 71,06,035 విలువైన సి ఏం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మానవీయ పాలనలో ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలెవరూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలను అందజేస్తోందని తెలిపారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలను నిలబెడుతుందని అన్నారు. మంత్రి అనగానికి కృతజ్ఞతలు ఎన్నికలలో ఇచ్చిన హామీ పరంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు లాగా ఉండి అనారోగ్యం వచ్చినప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరిత గతిని అందిస్తూ మా పాలిట దేవుడులా ఉంటూ మా ఆరోగ్యం పట్ల నిత్యం శ్రద్ధ వహిస్తున్న అనగాని సత్యప్రసాద్ కు ఆయన సోదరులు శివప్రసాద్ కు జీవితాంతం రుణపడి ఉంటామని బాధితులు ఆనందంతో కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## రీ సర్వేతో రైతు హక్కులకు శాశ్వత భరోసా



పామూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషా'త్మకంగా ప్రవేశపెట్టిన రీ సర్వే ప్రాజెక్టు రైతుల భూహక్కులకు చట్టబద్ధమైన భరోసా కల్పిస్తున్నదని టిడిపి మండల మాజీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని దాదిరెడ్డిపల్లి సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన కొత్త పట్టాదారు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మండల తహశీల్దార్ ఆర్. వాసుదేవరావుతో కలిసి రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూసరిహద్దుల వివాదాలకు రీ సర్వే ప్రాజెక్టు శాశ్వత పరిష్కారం అన్నారు. భూమి ఏ రైతుదో స్పష్టంగా గుర్తించి నకిలీ రికార్డులకు తావులేకుండా ప్రభుత్వం ఈ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. ఇది రైతుకు భద్రత, భవిష్యత్తుకు భరోసా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దిపూడి శారమ్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, దాదిరెడ్డిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్లూరి తిరుపతయ్య, మార్కు, వింజం కొండయ్య, కొప్పల్లి రాజేంద్ర, కుందూరు సుబ్బారావు, తడికమల్ల సుబ్బారావు, బద్దిపూడి యాకోబు, ఆర్ఐ అజయ్ కుమార్,రెవెన్యూ సిబ్బంది, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## 7న సీఎం సందర్శన విజయవంతం చేయాలి



సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లాకు వరప్రదాయినిగా నిలిచిన వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 7న మార్కాపురం జిల్లాకు వస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడి యా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను ప్రజలంతా కలిసికట్టుగా విజయ వంతం చేయాలని కోరారు. దశాబ్దాలుగా ప్రజల కలగా నిలిచిన మార్కాపురం జిల్లా ఏర్పా టును సాకారం చేసిన విజనరీ నాయకుడు, అభివృద్ధి నిర్మాత చంద్రబాబుకు ఘన స్వాగతం పలకాలని ప్రజలను కోరారు. వెలిగొండ పూర్తయితే మార్కాపురం జిల్లా సస్యశ్యామలంగా మారి, రైతు లకు శాశ్వత ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇప్పటికే మార్కాపురాన్ని జిల్లాగా రూపొం టదించిన చంద్రబాబు, వెలిగొండ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సమగ్ర అభివృద్ధికి వెలిగొండ ప్రాజెక్టు కీలకమని, అందుకే ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



## బొర్రావారిపాలెంలో సావిత్రీబాయి జయంతి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సంఘ సంస్కర్త, ఉపాధ్యాయుని తొలి మహిళ అనగారిన వర్గాలకు స్త్రీల విద్యా వ్యాప్తికి కృషిచేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బీసీ బందు కేశవ శంకరరావు అహీర్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం మండలంలోని బొర్రా వారిపాలెం లో శంకర్రావు నివాసంలో నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ముగింపు సమయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంగీత వాణిజ్య ప్రదర్శనలు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు, టిడిపి నేత శివప్రసాద్, అధికారులు, నాయకులు, బిసి నాయకులు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఇనగంటి

బాపట్ల, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా చీణూ సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన టిడిపి పార్టీ సీనియర్ లీడర్, అప్పికట్ల మాజీ సర్పంచ్, బాపట్ల జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇనుగంటి గాంధీ. అప్పికట్ల గ్రామంలో రైస్ మిల్ వద్ద నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని అందరూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆయన అభిమానులు పాల్గొన్నారు.



## నేడే త్రిపురాంతకేశ్వర స్వామి గిరిప్రదక్షిణ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే శాక్తేయ యుగాల నాడు రాక్షస భక్తులు రాతి శిలా శ్రీ చక్రంపై శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవాలయాన్ని నిర్మించిన ఏకైక శైవక్షేత్రం శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారి క్షేత్రం. అతి పురాతనమైన ఈ క్షేత్రం నుండే అగస్త్య మహాముని ఈ దేవాలయంలోని చీకటి గుహ అనే బిలం నుండి శ్రీశైలంలోని పాతాళ గంగలో సూక్ష్మ శరీరంతో స్నానమాచరించి తిరిగి యధావిధిగా ఈ ఆలయంలో అభిషేకములు పూజలు నిర్వహించినట్లు పురాణాలు చెబుతున్నాయి. కొండలపై స్వయంభూగా వెలసిన శివాలయాల చుట్టూ గిరి ప్రదక్షణ చేస్తే ఈ జన్మలో చేసిన పాపములు పోయి పుణ్యము లభిస్తుందని పురాణ ప్రతీతి ఇక్కడి శివలింగములు బ్రహ్మ సూత్రములు కలిగిన శివలింగములు ఇలాంటి శివలింగములు అరుదుగా ఉంటాయని అందువలన ఈ క్షేత్రంలో గిరిప్రదక్షిణ ఒక్కసారి చేస్తే తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో మూడుసార్లు గిరిప్రదక్షిణ చేసినట్లు అవుతుందని పురాణాలు విశ్లేషకులు చెబుతున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఏ ఒక్కరూ కూడా ఎలాంటి ఇబ్బంది పడకుండా మంచినీళ్లు మజ్జిగ ఉపహారంగా ఆరోగ్యకరమైన ఫలహారం భక్తులకు అందించే కొందరు ఇక్కడికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని సేవాభావంతో భక్తి భావంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. కాగా ఈ గిరిప్రదక్షిణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవస్థానం వారు ఈ ప్రాంత శివ భక్తులు కోరుతున్నారు.


శుభాభినందనలు
నేడు ఒంగోలు పార్లమెంట్
తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం
చేయుచున్న కనిగిరి శాసనసభ్యులు
డా॥ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారికి
విచ్చేయుచున్న రాష్ట్ర మంత్రులకు, శాసనసభ్యులకు
కూటమి ప్రభుత్వ అతిరథ మహారథులకు,
కార్యకర్తలకు మా స్వాగత సుమాంజలి....
శ్రీ డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు,కనిగిరి
ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు
యారవ రమా శ్రీనివాస్
ఏ.యం.సి. చైర్మన్, కనిగిరి
తేది : 3-01-2026 శనివారం సాయంత్రం : 5-00 గం॥లకు
వేదిక : ఎస్.జి.వి.ఎస్. ఫంక్షన్ హాల్, సౌత్ బైపాస్‌రోడ్, ఒంగోలు

# వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: నూతనంగా వాసవి క్లబ్ కమిటీ బాధ్యతలను చేపట్టిన ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు,వాసవి క్లబ్ పురోభివృద్ధికి కృషిచేసి పరువురి మన్ననలను పొందాలని శ్రీ వాసవి కన్యకా అమ్మ వారి దేవస్థానం అధ్యక్షులు తూను గుంట్ల సాయిబాబా సూచించారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని వాసవి క్లబ్ఇం టర్నేషనల్ వాసవి క్లబ్,వాసవి క్లబ్ కుబేర వనిత 2026 సంవత్సరానికి ఎన్నికైన నూతన కార్యవర్గ ప్రమాణస్వకారం జరిగింది.స్థానిక సాయి కృష్ణ కళావేదిక నందు జరిగిన ఈ సమావేశానికి వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు బూర్లే చంద్రశేఖర్ అధ్యక్ష వహించారు.నూతన ప్రెసిడెంట్ గా తూనుగుంట్ల నాగభూషణం,సెక్రటరీగా చెన్న వెంకటేశ్వరావు, ట్రెసరేర్ గా మెంటా జగదీష్ లు,మహిళా క్లబ్ కుప్రెసిడెంట్ గా పెనుగొండ నాగ ఓరాజకుమారి, సెక్రటరి గా శిరం పద్మా వతి,ట్రెజ రర్ గా శిరం మాధురి లను జిల్లా నూతన గవర్న ర్ నం బూరు నాగభూషణ రావు ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత క్లబ్ సభ్యులతో నంబూరు నాగభూషణరావు ప్రమా ణం చేయించారు.ఈ కార్యక్రమంకు సత్యప్రసాద్, మురళీధర్, తమ్మన రమేష్ బాబు, చన్న వెంకట ఉమామహే శ్వరరావు, తూనుగుంట్ల శ్రీధర్, శనగపల్లి శ్రీనివాస ప్రసాద్ గుప్తా, తూను గుంట్ల ఈశ్వర బాబు,తూనుగుంట్ల వెంక ఓటేశ్వర గుప్త,బూరెల రామ ప్రసాదు,మాజీ ప్రెసిడెంట్‌లు మరియు క్లబ్ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.



## ఆదిపూడిలో స్వామిత్వ గ్రామసభ

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం ఆదిపూడి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం నందు ఎంపీడీవో నేతాజీ పంచాయతీ కార్యదర్శి ఎల్ కె కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం స్వమిత్వ గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభనందు స్వమిత్వ సర్వే వివరాలను తినిపి గ్రామస్తుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు. స్వమిత్వ పథకం ద్వారా గ్రామాల్లోని స్థానిక ప్రజలకు వారి ఆస్తులపై చట్టపరమైన హక్కులు లభిస్తాయి, ఇది గ్రామాభివృద్ధికి, ప్రజల సాధికారతకు తోడ్పడుతుంది అన్నారు కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాసరి మల్లేశ్వరరావు, కొమ్మినేని చంద్రశేఖర్, రియాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా టాస్క్ ఫోర్స్ టీం శుక్రవారం చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కొత్తపాలెం సబ్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా సెంటర్లలో గర్భిణీ స్త్రీలను, బాలింతలను, ఐదు సంవత్సరాల పిల్లలకు అందవలసిన సేవలు సరిగా అందుతున్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదిమంది గర్భిణీ స్త్రీలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ టీం కి చెందిన ఎం లక్ష్మీనారాయణ , ఎం మల్లికార్జున, చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ పి. సాయి చరణ్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ,తదితరులు పాల్గొన్నారు.



## వితంతు పెన్షన్లు పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో గిద్ద నారాయణమ్మ కోవూరు బాలమ్మకి నూతనంగా మంజూరైన భర్త చనిపోయిన మహిళలకు ఇద్దరికీ పెన్షన్లు పంపిణీ చేసిన గ్రామ కమిటీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అభివృద్ధి పరుగులు పెడుతున్నదని అన్నారు.

## నేటి యువత ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకోవాలి



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: నేటి యువత ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకొని నీతి విలువలను కలిగి సమాజానికి రక్షణ కవచంగా నిలవాలని నెల్లూరు సెంట్రల్ ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ మేడికొండ సూరిబాబు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం చిన్నగంజాం అంబేద్కర్ నగర్ లోని పెద్ద చర్చి వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రార్థన సమావేశం బ్రదర్ మేకల మేషక్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సూరి బాబు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి ప్రవర్తన కలిగి ఉన్నత చదువులతో తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం బైబిల్ క్విజ్, స్పీడ్ బైబిల్ రీడింగ్, క్రికెట్, కబడ్డీ, లెమన్ స్పూన్, టగ్ ఆఫ్ వార్, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దైవ సేవకులు బోలిమేర విజయ్, తొట్టెంపూడి శ్రీనివాసరావు, మేడికొండ ప్రదీప్ ,ఉద్యోగుల సంఘం సభ్యులు మేడికొండ కుమార్ ,మల తోటి మల్లేశ్వరరావు, శేఖర్ బాబు ,గుంటూరు వినయ్, బడుగు మహేష్, చప్పిడి మనోహర్ ఆనంద్ ,గుడిసె వంశీ, బడుగు విజయ్ ,డాక్టర్ హేమమాధురి, ఇర్ఫాన్, శివకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు కృష్ణ పుట్టినరోజున ఉచిత వైద్య శిబిరం



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలంలోని రామన్నపేట పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్స్ సౌజన్యం తో, టీడీపీ నాయకులు గొల్లప్రోలు కృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొం డయ్య శనివారం ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మంది రోగులను వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే కంటి పరీక్షలు నిర్వహించి, ఐదుగురు రోగులను శస్త్రచికిత్సల కోసం కిమ్స్ హాస్పిటల్‌కు సిఫార్సు చేశారు. శిబిరం ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యతతో ముందుకు వచ్చే నాయకుల సేవలు సమా జానికి ఆదర్శమని తెలిపారు.తన పుట్టినరోజును ప్రజా సేవకు అంకితం చేస్తూ ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పా టు చేసిన గొల్లప్రోలు కృష్ణ అభినందనీయుడని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సీతారామాంజనేయులు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉమ్మడి శంకర్రావు, కౌత వరపు జనార్ధన రావు తదితర కూటమి నాయకులు పాల్గొని, గొల్లప్రోలు కృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

## మొక్కలు పంపిణీలో ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణం శ్రీ వాసవి హై స్కూల్ విద్యార్థులు పచ్చదనం పరిరక్షణపై విన్నుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మని డబ్బులను దాచుకొని మొక్కలను కొనుగోలు చేసి ఇంటింటికి వెళ్లి మొక్కలను పంపిణీ చేశారు. తొలుత స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొండయ్య గారు చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యా ర్థుల తల్లిదండ్రు ఓలకు ఎమ్మెల్యే కొండయ్య గారు మొక్కల పంపిణీ చేశారు. మొక్కల పెంపుదల వల్ల కలిగే లాభాలు చెట్లను నరికివేయడం వల్ల జరిగే నష్టాలను స్కిట్ రూపంలో విద్యార్థులు ప్రదర్శించి అందరినీఆకట్టుకున్నారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే కొండయ్య గారు మాట్లాడు తూ సామాజిక బాధ్యతతో పర్యావరణంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అవగాహనతో విద్యార్థులు పాకెట్ మనీగా తల్లిదండ్రు ఇచ్చిన నగదుతో మొక్కలను కొనుగోలు చేసి పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులు సామాజిక స్పృహతో మొక్కలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య , మహిళా అధ్యక్షురాలు లలిత కుమారి, పికి నారాయణ , కూటమి నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో ఏపీ రెవెన్యూ శాఖ కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించింది. చీరాల పట్టణం ఉజిలిపేటలో జరిగిన కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు కొత్త పాసుపుస్తకాలను అందజేశారు.గతంలో జారీ చేసిన పాసుపుస్తకాల్లో ఉన్న తప్పిదాలను సవరించి, ప్రభుత్వ రాజముద్ర మరియు క్యూఆర్ కోడ్‌లతో రూపొందించిన కొత్త పాసుపుస్తకాలను రైతులు, భూయజమానులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే నిర్వహించి, వెబ్‌ల్యాండ్ వివరాలతో కలిపి 21.86 లక్షల పాసుపుస్తకాలను ముద్రించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్, చీరాల ఎమ్మార్వో, ూవీజ చైర్మన్ కౌతరపు జనార్ధన్, లబ్ధిదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## జాగర్లమూడి లక్ష్మీపద్మావతికి పుట్టినరోజు శుభాకాంక్షలు

చీరాల, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీ పద్మావతి పుట్టినరోజు సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కొత్తపేటలోని ఆమె స్వగృహాన్ని సందర్శించి మర్యాదపూర్వకంగా కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాసేవా ప్రయాణాన్ని ఎమ్మెల్యే ప్రశంసిస్తూ, ఆరోగ్యం మరియు దీర్ఘాయుష్షుతో మరెన్నో సంవత్సరాలు సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు.

## హనుమోజిపాలెంలో నేత్రదానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలంలోని హనుమోజిపాలెంలో నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన ఉప్పుగుండూరు లక్ష్మీదేవమ్మ (86) మృతి చెందటంతో కుటుంబ సభ్యులు నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఇంకొల్లు రోటరీ అఅవయవదాన కమిటీకి సమాచారం ఇచ్చారు. గుంటూరు శంకర కంటి ఆసుపత్రి డాక్టర్లు హనుమోజిపాలెం వచ్చి లక్ష్మీదేవమ్మ కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు మృతురాలి భర్త రంగారావు, కుమార్తె నాగరాజుకుమారి అల్లుడు దుర్గాప్రసాద్, కొల్లూరి సురేఖ, కొల్లూరి శివాజీ, దాత మనవళ్ళులను అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ మోహన్ రావు, జెట్టి స్వామి, క్లబ్ అధ్యక్షులు బలగం కోటేశ్వరరావు, కార్యదర్శి అలవల రాఘవ రెడ్డి, ట్రెజరర్ గోరంట్ల నాగేశ్వరావు అభినందించారు.



## దాసళ్ళపల్లిలో పట్టాదార్ పాసు పుస్తకాలు పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసళ్ళపల్లి గ్రామంలో రెవిన్యూ గ్రామం సభల ద్వారా పట్టాదారు పాస్ బుక్‌లు పంపిణీ చేసిన తాసిల్దార్ షేక్ నాగుల్ మీరా అధ్యక్షతన పంచాయతీ భవనంలో గ్రామసభ నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు గట్లా కృష్ణా రెడ్డి, సర్పంచ్ యల్లావుల రాజమ్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరి రాజారావు కాశి గూడూరి కొండయ్య, మాజీ సర్పంచ్ గాలం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుందూరు తిరుపతి రెడ్డి, పగ్గల మల్లికార్జున, యల్లావుల రమణయ్య, చెరుకూరి మల్లికార్జున, బైనబోయిన బాలరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్ : బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ – సీవీఏపీ (పీ-4) కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ (గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుండి పిర్యాదులు,వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.



## మహిళల అభివృద్ధికి పెద్దపీట: ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఐటీడీఏ యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు కుట్టుమిషన్ల శిక్షణ పొందిన మహిళలకు శుక్రవారం ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని ఆయన అన్నారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ వంద మంది ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ, అధికారులు, ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, మంత్రి నాయక్, కొత్త మాస సుబ్బారావు, తోట మహేష్ నాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## సీతారావమ్మకు నివాళులర్పించిన అశోక్‌బాబు

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం చావలి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గోపాలం రాం ప్రసాద్ (రాము)మాతృమూర్తి కీర్తిశేషులు సీతారావమ్మ ఇటీవల స్వర్గస్తులై నారు.శుక్రవారం సీతారావమ్మ పెద్దకర్మ సందర్భంగా వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు వైసీపీ నాయకులతో కలిసి సీతారావమ్మ చిత్రపతానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



## 5 వేల మంది భక్తులకు అన్నదానం

కర్లపాలెం, మేజర్ న్యూస్.గత 20 సంవత్సరాల నుంచి దాతల సహకారంతో మాల ధరించిన స్వాములకు అందించే చద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నామని అయ్యప్పస్వామి దేవాలయ కార్యవర్గ సభ్యులు తెలిపారు.కర్లపాలెం అయ్యప్పస్వామి దేవాలయంలో మండల కాలం పాటు స్వాములకు అందించిన చద్ది కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా స్వామివారికి అంకిరెడ్డి రవి దంపతులు అష్టోత్తర శతనామ పూజ,పడి పూజ నిర్వహించారు.అనంతరం 5 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పర్యవేక్షించారు

# ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్‌లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవలు








రేపల్లె, మేజర్‌న్యూస్: ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ ప్రారంభించి మూడు సంవత్సరాల కాలంలో ఎన్నో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను పెట్టి ప్రజలకు ఎంతో సేవ చేశారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ యొక్క అప్రూవల్ వచ్చిన సందర్భంగా ఈ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కాగిత కిషోర్ బాబు మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు కంటికి సంబంధించిన ఆపరేషన్లు చేయించుకోవాలి చెప్పారు. ఈ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు పెద్దపెద్ద పట్నాలకి అనగా గుంటూరు విజయవాడ వరకే పరిమితమైనవి ఈ సేవలు మన దగ్గరలో ఉన్న గ్రామాలందరికీ చేరువ కావాలని మీ అందరి కోసం ఈ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ ద్వారా అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆపరేషన్ చేయించుకోవాలనుకున్నవాళ్లు ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ కార్డు బ్యాంక్ డీటెయిల్స్ జిరాక్స్ తీసుకుని రావాలని కోరారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతశీ వీర రాఘవయ్య మాట్లాడుతూ ఇక్కడ నెలకి 80 సర్జరీ జరుగుతాయని అదేవిధంగా రోజు 50 నుంచి 60 ఓపి చూస్తున్నారు. ఈ ఆరోగ్యశ్రీ ద్వారా ఎన్నో ఆపరేషన్ చేయాలని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మేక కోటేశ్వరావు, డాక్టర్ సుబ్బారావు, కె పిచ్చయ్య, డాక్టర్ వేములపల్లి రాజగోపాల్, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు దండుప్రోలు పిచ్చయ్య,యార్లగడ్డ రామారావు, సయ్యద్ కరిముల్ల, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నోట్; సార్ అవకాశం ఉంటే పిడిఎఫ్ లోనైనా 3 ఫోటోలు పెట్టగలరు నా జనవరి 10న యాడ్ అడుగుతున్నాము.

## ప్రారంభమైన షిరిడి సాయిబాబా జయంతి వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా వారి దేవాలయం నందు శ్రీ బాబా వారి జయంతి వేడుకలు శుక్రవారం ఆలయం వద్ద ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా తెల్లవారు జామున గం 5.లకు శ్రీ సత్య సాయి భజన మండలి భట్టిప్రోలు వారిచే ఆర్గనైజర్ మానేపల్లి సుబ్బారావు మరియు వారి భజన సభ్యులచే నగర సంకీర్తన,ఉదయం గం 8లకు పద్మావతి శ్రీనివాస భజన మండలి అధ్యక్షురాలు తూనుగుంట్ల చాముండేశ్వరి..వీరాంజనేయులు దంపతులచే జ్యోతి ప్రజ్వలన,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గుంటూరు జిల్లా గవర్నర్ నాగభూషణరావు.. కృష్ణకుమారి దంపతులచే శికరపతావిష్కరణ, గం 10 లకు బూర్లె కిరణ్ కుమార్,నంబూరు నాగభూషణం దంపతులచే ఏకాదశి ఉత్తరాభిషేకం చేశారు.ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమము అధ్యక్షురాలు బుర్లె అరుణకు మారి, కార్యదర్శి కోట యశోద మరియు వారి సమాజ సభ్యులచే నారాయణ ఉపనిషత్,కైవల్య ఉపనిషత్ మొదలగు అంశములపై ప్రవచనం జరిగింది. ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి మెంటా సాంబశివరావు,కోశాధికారి బుర్లె కిరణ్ కుమార్,సహాయ కార్యదర్శి చెన్నగిరి పాపారావు, దేవస్థాన సలహా మండలి సభ్యులు బట్టు రమేష్ బాబు,బొలిశెట్టి శ్రీనివాసరావు, జవ్వాది వెంకటేశ్వ రరావు,చుండూరు గోపాల కృష్ణ,పూర్ణ చంద్రరావు తదితరులు పర్యవేక్షించారు.

## రాష్ట్ర స్థాయి నైపుణ్య పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండల టంలోని నక్షత్రనగర్‌లోని ఎంజేఏపీబీసీడబ్ల్యు (ఎఫ్–జీ) పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి నైపుణ్య పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచారు.దేశంలో తొలిసారిగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నైపుణ్య పోటీలు విజయవాడలోని మురళీ రిసార్ట్స్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో పాఠశాల నుంచి ఐదు గురు విద్యార్థులు పాల్గొని మెరుగైన ప్రతిభ ప్రదర్శించారు.వ్యవసాయ (అగ్రికల్చర్) ట్రేడ్ విభాగంలో కె.అక్షయ, కె.సాయి చరిష్మ, కె.ఈశ్వరమ్మ, సీహెచ్.వైష్ణవి, పి.ఉమా వెంకట లక్ష్మి పాల్గొని తమ ప్రాయోగిక నైపుణ్యాలు, సృజనాత్మకత, సమన్వయంతో పని చేసే సామర్థ్యాన్ని చాటారు.వృత్తి శిక్షణ ఉపాధ్యాయురాలు సుద్దపల్లి సిరి వెన్నెల మార్గదర్శకత్వంలో పోటీలకు సిద్ధమైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకొని రూ.15 వేలు నగదు బహుమతి పొందారు.పాఠశాల హెచ్ఎం గుజ్జర్లపూడి రాగిణి విద్యార్థులు, ఉపాధ్యాయురాలు సుద్దపల్లి సిరి వెన్నెలను అభినందిస్తూ వారి కృషి ఫలితంగానే విజయం సాధ్యమైందని ప్రశంసించారు. ఈ సందర్భంగా డీఈఓ శ్రీని వాస్, నిజాంపట్నం ఎంఈఓలు ఆర్.శోభా చంద్, శేషగోపాలం విద్యార్థులు, ఉపాధ్యా యులను ప్రత్యేకంగా అభినందిం చారు.భవి ష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశా లకు మం చి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పంచాయతీలో ఉచిత గుండె వైద్య శిబిరం



రేపల్లె, మేజర్‌న్యూస్; పంచాయతీ పరిధిలో ఈ నెల నాలుగో తేదీన ఉదయం గ్రామ పంచాయతీ వద్ద విజయవాడ హెల్ప్ హాస్పటల్ వారిచే ఉచిత గుండె వైద్య శిబిరంలో ఏర్పాటు చేస్తున్నట్లు పేటేరు గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి శుక్రవారం తెలిపారు.ఆయాసం, గుండె దడ, గుండె నొప్పి, గుండె బరువుగా ఉండడం, తలతిరగడం, ఎడమ చేయి లాగటం ఎక్కువ కాలంగా బి.పి, షుగర్ ఉన్న వారికి ఎంతో ఖరీదైన గుండె స్కానింగ్ పరీక్షలు ఈసీజీ 2డి ఎకో స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తారని అవసరమైన వారికి ఉచితముగా యాంజియో గ్రామ్ పరీక్ష చేసి ఉచిత వైద్యం అందిస్తారని గ్రామపంచాయతీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి మంచి ఆరోగ్యం పొందాలని సర్పంచ్ వసుమతి కోరారు .



## పారిశుద్ధ్యం మెరుగుపడాలి: ఎంపిడివో

నిజాంపట్నం, మేజర్ న్యూస్: గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుపడాలని ఎంపీడీవో నర్రానాగలక్ష్మి ఆదేశించారు.ఈ మేరకు శుక్రవారం నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిజాంపట్నం గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను సేకరించి తరలించే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మోడీ శ్రీనివాసరావు, మురళీకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## పొన్నూరు డిపో బస్సు ఢీకొని వృద్ధురాలి మృతి



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల ఆర్టీసీ బస్టాండ్ వద్ద పొన్నూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఓ వృద్ధురాలు మృతి చెందింది. బస్సు వెనుక చక్రం తలపైకి ఎక్కడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో బొని గల ఆదిలక్ష్మి సుమారు 62 ఏళ్ల వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు కారంచేడు మండలం జరుబులవారిపాలెం గ్రామా నికి చెందిన మహిళగా పోలీసులు తెలిపారు. జరుబు టలవారి పాలెం నుంచి చీరాల జయంతిపేట లోని కుటుంబ సభ్యుల ఇంటికి వచ్చిన సమయంలో నే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం 3 జనవరి 2026



# కూటమిలో గ్రామాలు అభివృద్ధి: మంత్రి అనగాని, ఎంపి కృష్ణప్రసాద్

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తీర ప్రాంత గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడంలో కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాదులు అన్నారు. శుక్రవారం మండలంలోని బొర్రావారిపాలెంలో రూ 40 లక్షల ఎం జి.ఎన్.ఆర్ ఈజీఎస్ నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. మరియు జల్ జీవన్ మిషన్ ద్వారా రూ 13 లక్షల వ్యయంతో త్రాగునీటి పథకం మరియు రూ 12 లక్షల మండల పరిషత్ నిధులతో డ్రైనేజ్ కాలువల నిర్మాణానికి వారు శంకుస్థాపనలు చేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. గ్రామ ప్రజలు సహకరించి పనులు త్వరగతిన పూర్తి చేసి ప్రజలకు త్రాగునీరు అందించాలని వారు అధికారులన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్టు డైరెక్టర్ పంతాని మురళీధరరావు గూడపాటి శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్గా ఓగిబోయిన వెంకట్ యాదవ్, అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.



## మురహరిని అభినందించిన మంత్రి అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం కష్టపడి ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తూ వారి కష్టసుఖాలలో పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ గుర్రం మురహరిరావు ను నియోజకవర్గంలో వివిధ పదవులు అందుకున్న వారిని మంత్రి అనగాని ప్రత్యేకంగా అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.



## వైసిపి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

రేపల్లె, మేజర్‌న్యూస్: వైయస్సార్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పీత నాగమోహనకృష్ణ, వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదనమోహన్ లు రూపొందించిన వైఎస్ఆర్సిపి నూతన క్యాలెండర్ ను రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్, రేపల్లె నియోజకవర్గ పరిశీలకులు చేజర్ల నారాయణరెడ్డి లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిత్రాల ఓబెద్, జిల్లా నాయకులు రేపల్లె నియోజక వర్గనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ శాఖ అధికారులతో సమావేశం



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము కమీషనర్ ఛాంబర్ శుక్రవారం కమీషనర్ జి.రఘు నాథ రెడ్డి సచివాలయ పరిపాలన కార్యదర్శులు, మౌళిక వసతుల కార్యదర్శుల తో ఆస్తి పన్నులు,నీటి పన్నుల వసూళ్ల వేగవంతం విషయమై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం త్వరలో ముగుస్తున్నందున ఆస్థి పన్నులు,నీటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని కార్యదర్శులను ఆదేశించారు.గడచిన మాసాలలో పన్నుల వసూళ్లలో మంచి పురోగతి సాధించారని ఈ సందర్భంగా పన్నులు చెల్లించిన గృహ యజమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు, దీనికి సహకరించిన సిబ్బందిని అందరిని ఆయన ప్రసంశించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చితో ముగుస్తున్నందున బకాయి ఉన్న మిగిలిన పన్నుల వసూళ్ళను వేగవంతం చేయాలని అన్నారు. వలన పెరిగిన పన్నులను గురించి గృహ యజమానులకు వివరించి త్వరగా చెల్లించేలా కృషిచేయాలని సూచించారు.పట్టణ ప్రజలు కూడాను సకాలంలో బకాయి ఉన్న పన్నులను చెల్లించి పట్టణాభి వృద్ధికి సహకరించాలని అన్నారు.ఈ సమావేశము నందు మునిసిపల్ ఇంజనీర్ యస్.యస్.అర్.కృష్ణా రెడ్డి ,రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు జి.శివ రామకృష్ణ,షేక్ ఇమామ్ ఉన్నారు.



## విద్యుత్తు లైను ఏర్పాటుకు పరిశీలన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ చొరవతో నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, డబ్ల్యూఎల్ఎఫ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆర్థిక సహకారంతో నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని ముంద్రేడు గ్రామంలో తాగునీటి సంపు నిర్మాణ పనులు చేపట్టారు.ఈ నేపథ్యంలో నిజాంపట్నం నుంచి ముంద్రేడు గ్రామం వరకు నూతన పైపు లైన్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.తాగునీటి సరఫరాకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటులో భాగంగా, చింతరేవు రోడ్డు నుంచి ముట్లచెరువు వరకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయనున్నారు.దీనికి సంబంధించి శుక్రవారం చెరుకుపల్లి విద్యుత్ శాఖ డీఈఈ సురేష్ బాబు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు.విద్యుత్ లైన్ ఏర్పాటుకు అవసరమైన పనుల నిర్వహణపై జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్యతో చర్చించారు. తాగునీటి సంపు పూర్తయితే ముంద్రేడు గ్రామ ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## అంకిరెడ్డికి తాండ్ర జన్మదిన శుభాకాంక్షలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెంలోని అయ్యప్పస్వామి ఆలయంలో కర్లపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు అంకిరెడ్డి రవి జన్మదినాన్ని పురస్కరించుకొని అయ్యప్పస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంకిరెడ్డి రవి ని దుస్సాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాం క్షలును ఎంపీటీసీ సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియజేశారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసరావు, ఆట్ల వేణు, రుక్మ ధరరావు, పిట్టు సింగారెడ్డి, స్వామి, శేషగిరిరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

## టిడిపిలో ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం





రేపల్లె, మేజర్‌న్యూస్: పార్టీలో ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత కల్పిస్తూ పార్టీ అభివృద్ధికి నిదర్శనంగా నియోజకవర్గంలో కమిటీలలో సమచితస్థానం అధిష్టానం కల్పిస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇటీవల బాపట్ల పార్లమెంటు కమిటీకి నియమితులైన బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లాది రామకృష్ణ, బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, బాపట్ల పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు గుర్రం మురహరిరావు, బాపట్ల పార్లమెంట్ ఆఫీస్ సెక్రటరీగా ఆరేపల్లి నాగ పార్వతి, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా ధర్నా జయప్రద, బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా చింతారావు,లను మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ లు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.



## ఇద్దరు తాపీ కార్మికులకు సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతినెల ఇద్దరు కార్మికులకు భవన నిర్మాణ కార్మికులు బియ్యం, సరుకులు, కూరగాయలు అందజేస్తామని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి మండల అధ్యక్షులు శవనం కోటిరెడ్డి తెలిపారు. నూతన సంవత్సరమును పురస్కరించుకొని 60 సంవత్సరములు దాటిన వయోవృద్ధులకు ప్రతి నెల ఒకటవ తారీఖున సహాయ సహకారాలు అందించాలని సంక్షేమ నిధి సభ్యులు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు కర్లపాలెం తారకరామా నగర్ కు చెందిన తలపల శంకరమ్మ, ఎం వి రాజుపాలెం కు చెందిన ఆట్ల వెంకటేశ్వర్ రెడ్డి కి పాతిక కేజీలు బియ్యం, కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ నిధి కోశాధికారి షేక్ సమ్మద్, కార్యదర్శి మరుప్రోలు గోపిరెడ్డి, షేక్ కరిముల్లా, ఆట్ల వెంకటేశ్వర్ రెడ్డి, షేక్ షంషుద్దీన్, పిట్టు కాసుల రెడ్డి, షేక్ ఇబ్రహీం, పఠాన్ యూనిస్ ఖాన్, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు

## ప్రమాణ స్వీకారం మహోత్సవం విజయవంతం చేయండి: ఎస్‌టిఆర్

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నేడు ఒంగోలులోని ఎస్‌జివిఎస్ కన్వెన్షన్ హాల్ నందు (సంఘమిత్ర హాస్పిటల్ ప్రక్కన) సాయంత్రం 5గంటలకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన కనిగిరి ముద్దుబిడ్డ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకార మహోత్సవం జరుగుతున్నది. మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు.



## బోటు ఫ్యాను కోసం నీటిలో దిగిన మత్స్యకారుడి గల్లంతు





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బోటు క్రింది భాగంలో ఉన్న ఫ్యాను పరిశీలించేందుకు నీటిలో దిగి మత్స్యకారుడు గల్లంతైన సంఘటన శుక్రవారం నిజాంపట్నం హార్బర్ లో జరిగింది. గ్రామస్తులు, తోటి మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపట్నం గ్రామానికి చెందిన పీత పానకాలు ఎం ఎం 59 నెంబర్ గల బోటు హార్బర్ జట్టిపై నిలుపుదల చేసి ఉంది ఈ క్రమంలో పీతా సాయిబాబు బోటు కింద భాగంలో ఉన్న ఫ్యాను చిన్నపాటి సమస్య వచే సరికి పరిశీలించుటకై నీటిలో దిగి ఎంతసేపటికి పైకి రాకపోవడంతో తోటి మత్స్యకారులు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ మరియు నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు బోట్ యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు చేరుకుని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు వెంటనే గజ ఈతగాళ్లతో నీటిలో గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి పది గంటల వరకు గల్లంతయిన పానకాలు ఆచూకీ తెలియలేదు.

## ఉత్తమ కార్యకర్తకు ప్రశంసా పత్రం

చీరాల మేజర్‌న్యూస్: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటికి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన గవిని బ్రహ్మయ్య కు ఉత్తమ కార్యకర్తగా టీడీపీ కేంద్ర కార్యాలయం అందించిన ప్రశంస పత్రాన్ని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో చేసిన కృషిని గుర్తించి ఈ ప్రశంస పత్రం ప్రదానం చేసినట్లు తెలిపారు.



సూర్య
www.suryaa.com





## కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ఊపిరి

### మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలే పార్టీకి ఊపిరి అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ముప్పవరం క్యాంపు కార్యాలయంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు, "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఉత్తమ సేవలు అందించిన కార్యకర్తలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బత్తుల వెంకట్రావు, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, గరిమిడి జగన్మోహన్రావు, గొట్టిపాటి కాజా స్వామి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ స్టేట్ డైరెక్టర్‌ను కలిసిన బిజెపి నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మాజీ ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ప్రస్తుత స్టేట్ సోషల్ వెలేర్ డైరెక్టర్ పివి శివారెడ్డిని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, బత్తుల శ్రీనివాసులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా పివి శివా రెడ్డి మాట్లాడుతూ తనకు రాష్ట్ర బీజేపీ పార్టీ అప్పగించిన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తూ కార్మికుల సమస్యలు పరిష్కారము కోసము పనిచేస్తానని అంతే కాకుండా భవిష్యత్తు లో గిద్దలూరు అసెంబ్లీలో భారతీయ జనతా పార్టీ విస్తృతంగా అభివృద్ధికి తన సహకారం ఉంటుందని తెలియచేశారు.





## పలు కుటుంబాలకు మంత్రి గొట్టిపాటి పరామర్శ

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని ముప్పవరం గ్రామంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. పి.సునీల్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారి నివాసానికి వెళ్లి సునీల్‌కుమార్‌ను పరామర్శించి, ఆరోగ్య విషయమై వాకబు చేశారు. ఇంటూరి తులసి రామ్ ఇటీవలే పరమపదించగా మంత్రి గొట్టిపాటి వారి ఇంటికి వెళ్లి తులసి రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వలేటి కృష్ణ ఇటీవలే మరణించగా గొట్టిపాటి రవికుమార్ వారి ఇంటికి వెళ్లి కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, సొసైటీ అధ్యక్షులు అల్లం నేని బ్రహ్మానంద స్వామి, గరిమిడి జగన్మోహనరావు, వలపర్ల సుబ్బారావు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆకలి బాధ ఎవరికీ ఉండకూడదనే నా సంకల్పం

**మాలకొండలో ప్రతి శనివారం అన్నదానానికి శ్రీకారం చుట్టిన డాక్టర్ మల్లికార్జునరెడ్డి**



పామూరు, మేజర్‌న్యూస్: సమాజంలో ఆకలి అనే మాట లేకుండా చేయడమే తన జీవిత లక్ష్యమని ప్రముఖ సామాజిక సేవకులు మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎముకలు, కీళ్ళ వ్యాధుల వైద్య నిపుణులు పి. మల్లికార్జునరెడ్డి అన్నారు. రవణమ్మ మెమోరియల్ మల్లికార్జునరెడ్డి మల్టీస్పెషలిటీ హాస్పిటల్, యువ సముద్రం ఫౌండేషన్, నెక్స్ జెన్ రోబోటిక్స్ వారి ఆధ్వర్యంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి ఒక్క పూట అన్నం అందితే అదే నాకు లభించే గొప్ప సంతృప్తి అన్నారు. సమాజంలో ఎవ్వరూ ఆకలితో ఉండకూడదు అనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం అని ప్రతి శనివారం మధ్యాహ్నం 12గంటల నుంచి 3 గంటల వరకు నాణ్యమైన భోజనం అందించేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. నేడు పట్టణంలోని కూరగాయలు మార్కెట్ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నదానం కార్యక్రమం ద్వారా మానవత్వాన్ని చాటడమే కాకుండా సమాజంలో సేవాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ భోజనం అందేలా ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని డాక్టర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు.

## జాతీయ యోగాసన పోటీల్లో చందలూరు విద్యార్థికి తృతీయ బహుమతి



పంగులూరు, మేజర్‌న్యూస్: జాతీయ యోగాసన పోటీల్లో చందలూరు విద్యార్థి నాయిపాము శృతి తృతీయ స్థానం సాధించి జయకేతనం ఎగరవేసింది. గత డిసెంబర్ 29వ తేదీ నుండి జనవరి రెండో తేదీ వరకు మహారాష్ట్రలో జరిగిన జాతీయ స్థాయి యోగాసన పోటీల్లో పంగులూరు మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నాయపాము శృతి తృతీయ బహుమతుని సాధించింది. ఈ పోటీల్లో బహుమతిని సాధించటంతో ఆమె ఏషియన్ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్ కు ఎంపికైంది. చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న నాయపాము శృతి ఇటీవల భారత ప్రభుత్వం నిర్వహి స్తున్న యోగాసన భారత్‌లో భాగంగా 6వ సబ్ జూనియర్ సీనియర్ నేషనల్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ 2025-26 సంవత్సరానికి గాను జరిగిన పోటీలో తృతీయస్థానం సాధించింది. ఆరో తరగతి నుండి కఠోరమైన సాధన చేసి, ఈస్థాయికి చేరిందని పీడీ ప్రతిమ తెలిపింది. పేదరికంలో పుట్టి కుటుంబనే పద్యం సహకరించకున్నా, చందలూరు గ్రామ ప్రజలు, దాతల ప్రోత్సాహంతో అంచలంచెలుగా ఎదిగిందని ఆమె తెలిపింది.

**మంత్రి గొట్టిపాటి అభినందనలు**

జాతీయస్థాయి యోగాసన పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన విద్యార్థిని నాయపాము శృతికి రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందనలు తెలియజేశారు. శుక్రవారం విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి నాయపాము శృతికి, శ్రుతికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన పీడీలు ప్రతిమ, మధుమూర్తులను ప్రత్యేకంగా అభినందించారు. శృతిని, పీడీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చందలూరు గిరిజ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు.

## రూ.కోటి నిధులతో చర్చి భవన నిర్మాణానికి ప్రతిపాదనలు: బిఎన్ విజయ్‌కుమార్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణ తెలుగుదేశం పార్టీ మరియు చీమకుర్తి క్రిస్టియన్ పాలెం తెలుగు యువత ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు శాసనసభ్యులు బి.యన్ విజయ్ కుమార్ హాజరయ్యారు ముందుగా కేక్ కట్ చేసి, చీమకుర్తి పట్టణ ప్రజలకు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు, వితంతువులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌విజయ్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి పనులను చకచకా పూర్తి చేసుకుంటూ వెళుతుందని, చీమకుర్తి పట్టణ పరిధిలో సిసి రోడ్లు, కాలువలు, డ్రైనేజీ, త్రాగునీరు, పరిశుభ్రతకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. చీమకుర్తి క్రిస్టియన్ పాలెం ప్రధాన సమస్య అయినా స్మశాన వాటికకు 30 లక్షల రూపాయల డిఎంఎఫ్ నిధులు కేటాయించి స్మశాన వాటిక ప్రహరీ గోడ పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని, క్రిస్టియన్ పాలెం వాసులకు కోటి రూపాయల నిధులతో చక్కటి చర్చి భవనాన్ని త్వరలోనే నిర్మిస్తామని, అదేవిధంగా క్రిస్టియన్ పాలెం నకు ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రానికి శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి ఆచరణ దిశగా అడుగులు వేస్తామని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో క్రిస్టియన్ పాలెం ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి చీమకుర్తి మున్సిపాలిటీని కైవసం చేసుకుని చీమకుర్తి నగర అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ యడ్లపల్లి రాంబ్రహ్మం, కాట్రగడ్డ రమణయ్య, బాపట్ల పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గొల్లపూడి సుబ్బారావు, కె.గంగారావు, జి.కోటేశ్వరరావు, టీడీపీ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్ష

పంగులూరు, మేజర్‌న్యూస్: విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ప్రతిభా పరీక్ష ఈ నెల నాలుగో తేదీన పంగులూరు, ఇంకొల్లు, అద్దంకి మండలాల్లో జరుగుతాయని ఫౌండేషన్ డైరెక్టర్ దూళిపాళ్ల వీరనారాయణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంకొల్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అద్దంకిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఈ ప్రతిభా పరీక్ష రాసే అవకాశం ఉందని, ఈ పరీక్ష ఆబ్జెక్టివ్ టైపులో మ్యాథమెటిక్స్, సైన్సు, సోషల్ స్టడీస్, తెలుగు, ఇంగ్లీషు జనరల్ అవేర్నెస్‌పై ఉంటుందని చెప్పారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి 11:30 గంటల వరకు జరుగుతుందని చెప్పారు. ఈ మూడు మండలాల్లో పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షకు పంగులూరు మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 62 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు వీరనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగులూరు జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం సోమేపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రావి శ్రీనివాసరావు, బాచిన నారాయణ, షేక్ బడేసా తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఏండ్లూరు డొంక వద్దగల జిల్లా మహిళా ప్రాంగణంలో నిరుద్యోగ మహిళలకు ఉచిత కంప్యూటర్ కోర్స్ శిక్షణ తరగతులు జరగనున్నట్టు ప్రాంగణ జిల్లా మేనేజర్ కె.మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 నుండి 45 సంవత్సరాలు లోపు గల నిరుద్యోగ మహిళలు దీనిని సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా మేనేజర్ మాధవి కోరారు. మరిన్ని వివరాల కొరకు మొబైల్ నెంబర్ 9963005209ను సంప్రదించవలసినదిగా మేనేజర్ మాధవి వెల్లడించారు. ఇందు నిమిత్తం దరఖాస్తులు పెట్టుకోవాల్సిందిగా ఆమె కోరారు.

## గ్రామాలలో రీ సర్వేపై అవగాహన ర్యాలీ, గ్రామసభలు




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని ఇలపావులూరు, పల్లామల్లి, చంద్రపాడు గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీ సర్వేలో భాగంగా శుక్రవారం గ్రామసభ, అవగాహన ర్యాలీ నిర్వహించి గ్రామంలోని రైతులకు రీ సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభలో చీమకుర్తి తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ రీసర్వే వలన జరుగు ప్రయోజనాలను తెలియజేసి రైతులు వారి సర్వే నెంబర్ నందు సర్వే జరుగు సమయంలో హాజరై వారి గట్లను సర్వే వారికి చూపించి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ హెరాల్డ్ మోజస్, గ్రామ రెవిన్యూ అధికారి, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యకర్తలకు గుర్తింపు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: ఉత్తమ కార్యకర్తలను అభినందించిన నాయకులు పార్టీకి కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండి చురుకుగా పనిచేసిన కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్తగా పార్టీ గుర్తించడం ఆనందదాయకమని మండల టిడిపి అధ్యక్షులు చెవురి వాసురెడ్డి అన్నారు. ఉత్తమ కార్యకర్తలకు ఎన్నికై మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. కష్టకాలంలో అండగా ఉన్న కార్యకర్తకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని బాపట్ల జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు ఆలూరి శ్రీనివాసరావు అన్నారు. వెల్లల చెరువు నుండి ఉత్తమ కార్యకర్తగా ఎన్నికైన కావూరి భాస్కరరావు యడ్లపల్లి ప్రదీప్ అన్నవరపు వెంకట్రావులను ఈ సందర్భంగా ఆలూరు శ్రీనివాసరావు అభినందించారు

# వీరరాఘవరెడ్డి అంత్యక్రియల్లో ఎమ్మెల్యే ముత్తుముల



కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలు మాజీ జెడ్పీటీసి, రెండు దశాబ్దాల కొమరోలు సర్పంచ్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మేనమామ వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి అంత్యక్రియల్లో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, ఆయన సోదరులు పాల్గొన్నారు. గత ఐదు దశాబ్దాలుగా గిద్దలూరు నియోజకవర్గంలోనే తెలుగుదేశం పార్టీకి సీనియర్ నాయకులుగా ఉంటూ ప్రధానంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి మామగా, అత్యంత సన్నిహితునిగా ఆయన తమ్మునికి సంజీవరెడ్డికి పిల్లనిచ్చిన మామగా ఉంటూ రాజకీయ దురంధరుడుగా, కొమరోలు మండలంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకొని, మృదుస్వభావిగా ఉంటూనే ప్రతిపక్ష పార్టీ నాయకులకు ఎత్తులకు పైఎత్తులు వేస్తూ కొమరోలు మండలంలోనే రాఘవరెడ్డి వర్గం అని ఒక వర్గాన్ని చిరస్థాయిగా నిలబెట్టిన కుడి భుజం లాంటి వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి చనిపోవడం తమ పార్టీకి, వ్యక్తిగతంగా తీరని లోటు అని ఎమ్మెల్యే అన్నారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా మండల అభివృద్ధిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు అంతేకాకుండా ప్రధానంగా సామాన్యునికి సైతం ఏదైనా సమస్య ఉందంటే అధికారుల వద్దకు స్వయంగా వెళ్లి సమస్యను పరిష్కరించి బాధితుల బాగోగులు చూసే పెద్దాయన లేని లోటు కొమరోలు మండలానికి తీరనిదని మ ృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ అంత్యక్రియలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు కృష్ణ కిషోర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గిద్దలూరు, బద్వేల్ నియోజకవర్గ నాయకులు, కొమరోలు మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## రైల్వేస్టేషన్ పనులు పరిశీలించిన బిజెపి నాయకులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కనిగిరి సమీపంలోని కొలగట్లలో నిర్మాణంలో ఉన్న రైల్వేస్టేషన్ పనులను బిజెపి నేత కొండిశెట్టి వెంకట రమణయ్య ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ పరిసరాలను గదులను ఇతర పనులను నాణ్యతను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామాలను అనుసంధానం చేసి రవాణా మార్గాలను కల్పించడానికి రైల్వే మార్గాలు మంజూరు చేసి పనులు పూర్తిచేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు రైల్వేస్టేషన్ నిర్మాణం అద్భుతంగా ఉన్నట్లు సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని బిజెపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కొండిశెట్టి వెంకట రమణయ్య, ఇంద్ల వెంకటసత్యం, పాశంరామకృష్ణ, పలువురు నాయకులు ఉన్నారు.

## 7 నుంచి బియస్ఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 7వతేది నుండి సిఎస్ పురం పట్టణంలోని కెజిబివి ప్రక్కన క్రీడా మైదానంలో దివంగత బొబ్బూరి శ్రీనివాసులు అభిమానుల ఆధ్వర్యంలో బియస్ఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే, జిల్లా టిడిపి అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభిస్తారని క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని టోర్నమెంట్ విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ విజేతలకు ప్రథమ బహుమతి దాత, జీవిఆర్ చారిటబుల్ ట్రస్టు గుంటిమడుగు శ్రీనివాసవర్మ 1,00,116 రూపాయలు,

రెండవ బహుమతి దాత, జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి 70,116 రూపాయలు, మూడవ బహుమతి దాత, మండల టిడిపి కోశాధికారి కేశనపల్లి యేసుదాసు 50,116 రూపాయలు అదేవిధంగా క్రీడాకారులకు భోజనవసతి దాత రియల్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, షీల్డ్ దాతలు మన్నేపల్లి వెంకటరావు జ్ఞాపకార్థం కుమారులు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ తోటచిన్నా, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు, ఉత్తమ బ్యాట్స్ మెన్ తోట అశోక్ నాయుడు, ఉత్తమ బౌలర్ గుడిపాటి నాగేశ్వరరావులు అందజేస్తున్నట్లు ఎంట్రీఫీజు 6వతేది సాయంత్రం వరకు 2000 రూపాయలు చెల్లించి టీమ్ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. పూర్తి వివరాలకు తోట చిన్నా 9666531005, గుడిపాటి నాగేశ్వరరావు 9441324629, సంగిశెట్టి సుబ్బునాయుడు 7887533188 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ఎన్జీవోల ముఖ్యపాత్ర



సూర్య ప్రతినిధి, బాపట్ల: ప్రమాదాలను అరికట్టడంలో ఎన్.జి.ఓ లు ప్రముఖ పాత్ర పోషించాలని జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె.పరంధామ రెడ్డి కోరారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ఈ రోజు స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో ఎన్.జి.ఓ లు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లతో నిర్వహించిన సమావేశం లో పరంధామ రెడ్డి మాట్లాడుతూ 2004 వ సంవత్సరం మన రాష్ట్రం లో రోడ్డు ప్రమాదాల వలన 8,346 మంది మరణించారని, 19,894 మంది క్షతగాత్రులయ్యారని సగటున రోజుకి 23 మంది చొప్పున మరణించారని తెలిపారు. ప్రజలలో రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించాలని తద్వారా ప్రమాదాల నివారణకు కృషి చెయ్యాలని ఎన్.జి.లు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల ను ఆయన కోరారు. ఈ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా తాము నిర్వహించే కార్యక్రమాలలో కూడా పాల్గొనాలని ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ సమావేశం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసన్న కుమారి,బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ డి. నిరంజన్ బాబు, ఎన్.జి.ఓ రాజా సల్మాన్, సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ. నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నఉమ్మనపల్లి చర్చి వార్షికోత్సవం



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండలం చిన్న ఉమ్మనపల్లి చర్చి వార్షికోత్సవంలో కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చి అభివృద్ధి కొరకై 10 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఏసుప్రభు దీవెనలతో ప్రజలందరూ సంతోషంగా, శాంతితో, సమృద్ధిగా జీవించాలని, వారి జీవితాల్లో మార్పులు వచ్చి మేలు పొందాలని, యేసుక్రీస్తు అందరికీ రక్షకుడని, ఆయన దీవెనలు అందరికీ ఉండాలని ఆయన ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గాయం బలరామిరెడ్డి, గొండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సానికొమ్ము తిరపతిరెడ్డి, భవనం కృష్ణారెడ్డి, వేసపోగు గురుప్రసాద్, తెల్లగడ్డం వెంకట్రావు, మద్ది తిరుపతయ్య, కస్తాల బాలాజీ, గుంటక రమణారెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, రుద్రపాటి శోభా సాల్మన్ రాజ్, కలికాయి నారాయణ, కే.జయన్న, పరిసపోగు బెన్నీ, పరిసపోగు యాకోబు, కొండెపోగు జాలయ్య, ప్రభుదాసు, కొండెపోగు షడ్రక్, మల్లెల వెలుగొండయ్య, కేతబోయిన వెంకట కాశయ్య, టి.రాజారెడ్డి, బలసాని యెహోషువ, బూతుపాటి సురేష్, మల్లెల రాకేష్, చక్రవర్తి, మత్తయ్య, మోజస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర ప్రమాణస్వీకారం విజయవంతం చేయాలి




సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఒంగోలులో శనివారం పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడుగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి టిడిపి బిజెపి జనసేన శ్రేణులు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించి టిడిపి జిల్లా అధ్యక్షుడుగా మన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి భాధ్యతలు చేపడుతున్న సందర్భంగా మండలంలోని టీడీపీ జనసేన బిజెపి ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు భారీగా తరలివచ్చి మండల టిడిపి కూటమి తరపున అభినందన శుభాకాంక్షలు తెలపాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, నాయకులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, చెరుకుపల్లె వెంకటరెడ్డి, కె.వెంకటకొండయ్య, బి.వెంకటాద్రి, మాల్యాద్రి, మహబూబ్ బాషా, ప్రసాద్, పఠాన్ ఖాజా, శ్రీను, రవి, పలువురు పాల్గొన్నారు.



## పిన్నెల్లి సోదరులను పరామర్శించిన తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ శుక్రవారం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి,ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని పరామర్శించారు. తరువాత జైలు వెలుపల మీడియాతో మాట్లాడుతూ పిన్నెల్లి రామక ృష్ణా?రెడ్డిపై ప్రభుత్వం అక్రమ కేసుపెట్టి అన్యాయంగా నిర్బంధించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు చేసేది వాళ్ళే మరీ తిరిగి తమపైనే దాడులు చేశారని కేసులు పెట్టేది కూడా వాళ్లేనని విమర్శించారు. రాష్ట్రంలో పరిపాలన అత్యంత దారుణంగా సాగుతోందని మండిపడ్డారు. తరువాత ఆయన నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.ఈ సందర్భంలో యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించాలి

సూర్య ప్రతినిధి, బాపట్ల: రాష్ట్ర సచివాలయంలోని సి ఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ప్రజా సానుకూల అవగాహన, రైల్వే లెవెల్ క్రాసింగ్స్,ఎరువులు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న సమీక్ష సమావేశానికి బాపట్ల జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,జాయింట్ కలెక్టర్ భావన,డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్, జిల్లా కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున రావు, ఏ డి ల్యాండ్,& సర్వే, అల్తాఫ్, సివిల్ సప్లైస్ డిఎం శ్రీలక్ష్మి,ఇంచార్జి వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ,డియల్ డి ఓ.విజయలక్ష్మి,గ్రామ,వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు ఆర్థిక సాయం అందజేసిన బుర్రా

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీ అలగాయపాలెం యస్‌సి కాలనీ వాసులు నవంబరు నెలలో 12 మంది ఆటో రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఇంటికి వచ్చిన వారిని, కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించి, మిగిలిన వారు చికిత్స అనంతరం ఇల్లకు చేరిన తరువాత మరొక సారి వచ్చి అందరినీ పలకరించి ఆర్థిక సహాయం చేస్తానని చెప్పిన మాట ప్రకారం ఇటీవల కాలంలో వారి నివాసాలకు వచ్చిన విషయం తెలుసుకున్న మధుసూదన్ యాదవ్ శుక్రవారం వారి నివాసాలకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, కోటు కోటిలింగం, వెలిచెర్ల ధనకోటి గణేశం గంగిరెడ్డి చీమల రాజా అమ్మనబ్రోలు బ్రహ్మయ్య బిల్లా రమణయ్య పీతల రామకృష్ణ, కరేటి కోటేశ్వరరావు, తల్లపనేని గోపి అప్పనబోయిన రాజేష్, ఫజల్ మద్దసాని నవీన్, పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, దస్తగిరి సాహెబ్ రాయపాటి శివ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల హక్కులు కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రైతుల హక్కులు కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తి మండలంలోని గాడిపర్తివారిపాలెంలో నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బి.ఎన్.విజయ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ భూమికి సంబంధించిన సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బి. ఎన్. విజయకుమార్ స్పష్టం చేశారు. చీమకుర్తి తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలలో ఏమైనా తప్పులు, పొరపాట్లు ఉన్నట్లయితే రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని భరోసా ఇచ్చారు. సంబంధిత రైతులు ఫిర్యాదు చేస్తే తప్పులు సరి చేయడం జరుగుతుందన్నారు. 50 మందికి పైగా రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఏఎంసి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మండల సర్వేయర్ హెరాల్డ్ మోజెస్, ఆర్ ఐ మౌనిక, శ్రీ లక్ష్మి మరియు గ్రామ పార్టీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ దురంధరుడు వివిఆర్‌కు కన్నీటి వీడ్కోలు



కొమరోలు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకొని, కొమరోలు మండల రాజకీయంలో క్రియాశీలక పాత్రను పోషించి, ప్రజల మనిషిగా పేరుందిన రాజకీయ దురంధరుడు, సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి వీరంరెడ్డి వీర రాఘవరెడ్డి (86)కి గిద్దలూరు నియోజకవర్గం, బద్వేలు నియోజకవర్గం, స్థానిక మండల ప్రజలు అంతా కలిసి శుక్రవారం కన్నీటి వీడ్కోలు పలికారు. 1939లో కొమరోలు మండలం గోపానిపల్లె గ్రామంలో అప్పటిలోనే ఇంగ్లీష్ పేపర్ను చదవగలిగే ఉన్నత కుటుంబంలో జన్మించి దశాబ్దాల కాలం నుండి తమ పూర్వీకులు నుండే రాజకీయ చరిత్ర కలిగిన వీరంరెడ్డి వీర రాఘవరెడ్డి కొమరోలు గ్రామపంచాయతీ సర్పంచ్‌గా సుమారు రెండు దశాబ్దాల పాటు పనిచేసి, అనంతరం జడ్పిటిసిగా ఐదు సంవత్సరాలు బాధ్యతలను నిర్వహించి, గిద్దలూరు నియోజకవర్గంలో ఎన్నికైన సుమారు 15 మంది ఎమ్మెల్యేలకు ప్రధాన అనుచరుడుగా మృదుస్వభావిగా సామాన్యులకు సైతం నేనున్నానంటూ చెయ్యందించి, వారితో వెళ్లి సమస్యలను పరిష్కరించే కురువృద్ధుడు, రాజకీయ దురంధరుడు నూతన సంవత్సర వేడుకలకు సిద్ధపడి శుభాకాంక్షలు అందుకోకుండానే గురువారం తిరిగిరాని లోకానికి వెళ్లడంతో, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు భారీగా పాల్గొని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ఆయన అంత్యక్రియలను అంగరంగ వైభవంగా నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఎమ్మెల్యే సోదరులు కృష్ణ కిషోర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సంజీవరెడ్డి,గిద్దలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన అశోక్‌కుమార్

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని మామిల్లపల్లి గ్రామానికి చెందిన చిమట రాంబాబు ప్రమాదవశాత్తు మరణించగా అద్దంకి వైసీపీ సమన్వయకర్త చింతలపూడి అశోక్ కుమార్ శుక్రవారం రాంబాబు అంత్యక్రియలో పాల్గొని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు రాంబాబు మండల వైసీపీ చేనేత విభాగం అధ్యక్షునిగా ఉన్నట్లు తెలిసింది ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు దివి కోలు సుబ్బారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా మంత్రి గొట్టిపాటి రవికుమార్

### కోటి 40 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



పంగులూరు, మేజర్‌న్యూస్:అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులను ఆదుకోవడం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూతనందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు మండలంలోని ముప్పవరం క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అద్దంకి నియోజకవర్గం లో సీఎం రిలీఫ్ ఫండ్ 2108 మందికి 20 కోట్ల రూపాయలు అందించామన్నారు. ఈరోజు 147 మందికి కోటి 40 లక్షలు చెక్కులను, ఎల్ వో స లను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూటమీ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. దాతల సహాయంతో నియోజకవర్గంలో 29 హాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రీవెన్స్ నిర్వహించి ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. బాధితుల సమస్యలను విని వెంటనే పరిష్కరించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సింగారావు, ఎంపీడీవో స్వరూప రాణి, మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బత్తుల వెంకట్రావు, ఓబుల్ రెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, వలపర్ల సుబ్బారావు, అమర్తలూరి చిన్న, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, గరిమిడి జగన్ మోహన్ రావు, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, యెనికపాటి కృష్ణమోహన్, గుదిబండ్ల చిన్న ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి

### పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:రైతులు తమ భూములకు సంబంధించి ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం రీసర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల పరిధిలో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించి రైతుల సంక్షేమానికి ప్రత్యేకకృషి చేస్తున్నట్లు మండల తహశీల్దార్ కె.వి.ప్రసాద్, టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని అరివేముల రెవెన్యూ పరిధిలో గ్రామసభ నిర్వహించి రైతులకు నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాదారు పాసుపుస్తకాలు తహశీల్దార్ కె.వి.ప్రసాద్, టిడిపి ప్రజాప్రతినిధులు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా రీసర్వే చేసి పాసుపుస్తకాలు ముద్రించినట్లు టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రీసర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల పరిధిలో రైతులతో సమావేశం నిర్వహించి రైతుల భూములకు సంభందించి పొరపాటు అవకతవకలు లేకుండా రైతులకు న్యాయం జరిగేలా సర్వే నిర్వహించి రాష్ట్రప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నట్లు రైతుల సంక్షేమం లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి రైతుప్రభుత్వంగా పరిపాలన అందిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.వి.ప్రసాద్, వ్యవసాయ అధికారి పి.మధు బాబు, ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు, స్థానిక ఎంపిటిసి డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, సిఎస్ పురం సర్పంచ్ శ్రీరాంపద్మావతి, నాయకులు బొబ్బూరి రమేష్, యన్.సి. మాల కొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, ఏ.రామకృష్ణంరాజు, పునుగుపాటి రవి కుమార్, తోడేటి గోపి, బత్తుల వెంకటాద్రి, జె.లక్ష్మీదేవి, కె.వెంకటకొండయ్య, పోకల మాల్యాద్రి, రేనాటి వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పన్నులు నూరు శాతం వసూలు చేయాలి

### మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్



కనిగిరి, మేజర్‌న్యూస్: పురపాలకసంఘం పరిధిలో ఇంటి పన్ను, ఖాళీ స్థలం, నీటి కుళాయిల పన్నులు నూరుశాతం వసూలు చేయాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. శుక్రవారం పురపాకసంఘం కార్యాలయంలో రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, సచివాలయ అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆస్థి, నీటి కుళాయి పన్నులు, యూజర్ చార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలన్నారు. నూతనంగా నిర్మించిన గృహాలను గుర్తించి వెంటనే పన్నులు వేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందికి తెలిపారు. హెచ్చు మొత్తంలో నీటి పన్ను బకాయిలు చెల్లించని గృహాలను గుర్తించి కనెక్షన్ తొలగించాలన్నారు. మునిసిపల్ అనుమతి లేకుండా అక్రమంగా తీసుకున్న కుళాయిలను గుర్తించి వారికి వెంటనే నోటీసులు ఇచ్చి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయాలకు కేటాయించిన సర్వేలను, సర్వీసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలో అనధికార కట్టడాలను గుర్తించి బిపిఎస్ స్కీమ్ ద్వారా, అనధికార లే అవుట్లలో ప్లాట్లు కొన్న వారు ఎల్.ఆర్.ఎస్ ద్వారా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. ఈ సమావేశంలో మేనేజర్ ఐ.ప్రసాద్, టిపిఎస్ సువర్ణ కుమార్, ఆర్ఐ ప్రదీప్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బ్రిలియంట్ కంప్యూటర్స్‌లో న్యూఇయర్ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక అంజయ్య రోడ్డు లోని బ్రిలియంట్ కంప్యూటర్స్ సంస్థలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డా. షేక్ న్యామతుల్లాబాషా, ఎండీ డా. తాహురాలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ న్యామతుల్లా మాట్లాడారు. ఈ కార్యక్రమంలోసమన్వయకర్త కోటేశ్వరరావు, నాగార్జున, డైరెక్టర్ అఖిల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందజేత



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: పియంశ్రీ ఉన్నత పాఠశాలగా ఉన్న సిఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బందికి విద్యార్థులకు శుక్రవారం గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్నిసా బేగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి పియం శ్రీ పాఠశాలలను కార్పోరేటు స్థాయి స్కూళ్ళ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు అందులో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర ద్వారా ఇచ్చిన విద్యాసామగ్రితో పాటు ఇప్పుడు నూతనంగా గుర్తింపు కార్డులు ఇచ్చినట్లు విద్యార్థులు తప్పనిసరిగా బ్యాగ్, యూనిఫామ్, షూ, బెల్ట్, ఐడి కార్డులతో పాఠశాలకు రావాలని అన్నారు.

# జిల్లా స్థాయి కెరీర్ ఎక్స్పో ఎగ్జిబిషన్



బాపట్ల మేజర్‌న్యూస్: జిల్లా విద్యాశాఖ-సమగ్ర శిక్ష- బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని కాపు కళ్యాణమండపం జిల్లా స్థాయి కెరీర్ ఎక్స్పో ఎగ్జిబిషన్ శుక్రవారం నిర్వహించారు.ఈ ప్రదర్శనకు జిల్లాలోని 35 పాఠశాల నుండి 210 మంది విద్యార్థులు హాజరైనారు.బాపట్ల ఉపవిద్యా శాఖ అధికారి శివ బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనలను ఇన్నోవేషన్ దిశగా తమ ఆలోచనని మార్చుకోవాలని కోరినారు చీరాల పూజిత అధికారి గంగాధర్ రావు మాట్లాడుతూ సరి కొత్త ఆలోచన కొత్తలతో ఇన్నోవేషన్ లో భారత దేశ స్థానాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని కోరారు.న్యాయ నిర్నేతలుగా ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ఎం ద్రాక్షా భావన,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయ కిషోర్ బాపట్ల ఫార్మసీ కళాశాలకు చెందిన జాన్ సాగిల్ కళాశాలకు చెందిన,డాక్టర్ బి.సుధీర్,మున్సిపల్ హైస్కూల్ బాపట్లలో సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన వి.వెంకటేశ్వర్లు,రిటైర్డ్ హెడ్మాస్టర్ ఆర్.శివ నాగేశ్వరరావు లు న్యాయ నిర్ణయతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల సమగ్ర శిక్ష జి సి డి వో గారైన ఎం. చారులత, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ నిర్వహించడం జరిగినది. 1.ఎగ్జిబిట్ల ప్రదర్శనలో జడ్పీహెచ్ఎస్ తిమ్మాయపాలెం,అద్దంకి మండలం ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. 2. ప్రొఫెషనల్ డ్రెస్ కాంపిటీషన్లో ఉపాధ్యాయుని వేషధారణ వేసిన జడ్పీహెచ్ఎస్ అడవిది పాలెం మండలం విద్యార్థి ప్రథమ స్థానం పొందుట జరిగినది. జై పంగులూరు మండలం జడ్పీహెచ్ఎస్ చందలూరు కు చెందిన కోట భార్గవ్చరణ్ ప్రథమ స్థానాన్ని పొందడం జరిగింది.



## రైతు హక్కులకే ప్రభుత్వ ముద్ర

పీసీపల్లి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రీ సర్వే ప్రాజెక్ట్ రైతులకు నిజమైన భద్రతను కల్పించే అడుగు వేసిందని కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పామూరు మండలంలోని బలిజపాలెం గ్రామ సచివాలయం ప్రాంగణంలో రైతులకు ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మండల తహసిల్దార్ రామచంద్రు నివాసు దేవరావుతో కలిసి కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు రైతుల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి రైతుకు జీవనాధారం ఆ భూమిపై స్పష్టమైన హక్కు కల్పించడమే అని రీ సర్వే ద్వారా భూవివాదాలకు తావులే కుండా రైతు నిశ్చింతగా సాగు చేసుకునే పరిస్థితి ఏర్పడుతు ఉందన్నారు. ఇర్రి కోటిరెడ్డి, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలకు త్వరలోనే పరిష్కారం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అర్జీదారుల నుండి తీసుకున్నారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు లోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజును శుక్రవారం సంతనూతల పాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పేదలకు సాయం అందించడంలో చంద్రబాబుది ప్రథమ స్థానం





రేపల్లె, మేజర్‌న్యూస్: పేదలను ఆపదలో నేనున్నానని అందుకోవడం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో 66 మంది లబ్దిదారులకు 71,06,035 విలువైన సి ఏం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మానవీయ పాలనలో ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలెవరూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలను అందజేస్తోందని తెలిపారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలను నిలబెడుతుందని అన్నారు. మంత్రి అనగానికి కృతజ్ఞతలు ఎన్నికలలో ఇచ్చిన హామీ పరంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు లాగా ఉండి అనారోగ్యం వచ్చినప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరిత గతిని అందిస్తూ మా పాలిట దేవుడులా ఉంటూ మా ఆరోగ్యం పట్ల నిత్యం శ్రద్ధ వహిస్తున్న అనగాని సత్యప్రసాద్ కు ఆయన సోదరులు శివప్రసాద్ కు జీవితాంతం రుణపడి ఉంటామని బాధితులు ఆనందంతో కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మినీ అంగన్‌వాడీలకు పదోన్నతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో, నియోజకవర్గంలోని లబ్దిదారులకు పదోన్నతి పత్రాలను ఆయన పంపిణీ చేశారు. శుక్రవారం సాయంత్రం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గిద్దలూరు, బెస్తవారిపేట మండలాలకు చెందిన 39 మంది మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల అత్యంత సానుకూలంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీలు కోరిన 15 ప్రధాన డిమాండ్లలో ఇప్పటికే 13 డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన స్పష్టం చేశారు. అంగన్‌వాడీలు పదవీ విరమణ చేసిన అనంతరం ఇచ్చే ఆర్థిక సాయాన్ని 1,20,000 రూపాయలకు పెంచడం, మట్టి ఖర్చుల నిమిత్తం ఇచ్చే మొత్తాన్ని 15,000 రూపాయలు, పదవీ విరమణ కాలాన్ని 62 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. తమ చిరకాల వాంఛ అయిన పదోన్నతిని కల్పించినందుకు, అలాగే తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి అంగన్‌వాడీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలదుగు బాలయ్య, పూనూరు భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, గిద్దలూరు సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, కొమరోలు మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, కంభం జడ్పీటీసీ కొత్తపల్లె శ్రీను, పట్టణ కౌన్సిలర్లు లోక్కు రమేష్, బూనబోయిన చంద్రశేఖర్, షేక్ షెక్షావలి, పరుచూరి నాగేశ్వర రావు, సర్పంచ్ ఆవుల రాజగోపాల్, స్థానిక నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బొర్రావారిపాలెంలో సావిత్రిబాయి జయంతి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని తొలి మహిళ అనగారిన వర్గాలకు స్త్రీల విద్యా వ్యాప్తికి కృషిచేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బీసీ బందు కేశవ శంకరరావు అహీర్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం మండలంలోని బొర్రా వారిపాలెం లో శంకర్రావు నివాసంలో నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ముగింపు సమయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంగీత వాణిజ్య ప్రదర్శనలు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు, టిడిపి నేత శివప్రసాద్, అధికారులు, నాయకులు, బిసి నాయకులు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఇనగంటి

బాపట్ల, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా చీఫా సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన టిడిపి పార్టీ సీనియర్ లీడర్, అప్పికట్ల మాజీ సర్పంచ్, బాపట్ల జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇనగంటి గాంధీ. అప్పికట్ల గ్రామంలో రైస్ మిల్ వద్ద నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని అందరూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆయన అభిమానులు పాల్గొన్నారు.



## నేడే త్రిపురాంతకేశ్వర స్వామి గిరిప్రదక్షిణ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే శాక్తేయ యుగాల నాడు రాక్షస భక్తులు రాతి శిలా శ్రీ చక్రంపై శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవాలయాన్ని నిర్మించిన ఏకైక శైవక్షేత్రం శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారి క్షేత్రం. అతి పురాతనమైన ఈ క్షేత్రం నుండే అగస్త్య మహాముని ఈ దేవాలయంలోని చీకటి గుహ అనే బిలం నుండి శ్రీశైలంలోని పాతాళ గంగలో సూక్ష్మ శరీరంతో స్నానమాచరించి తిరిగి యధావిధిగా ఈ ఆలయంలో అభిషేకములు పూజలు నిర్వహించినట్లు పురాణాలు చెబుతున్నాయి. కొండలపై స్వయంభూగా వెలసిన శివాలయాల చుట్టూ గిరి ప్రదక్షణ చేస్తే ఈ జన్మలో చేసిన పాపములు పోయి పుణ్యము లభిస్తుందని పురాణ ప్రతీతి ఇక్కడి శివలింగములు బ్రహ్మ సూత్రములు కలిగిన శివలింగములు ఇలాంటి శివలింగములు అరుదుగా ఉంటాయని అందువలన ఈ క్షేత్రంలో గిరిప్రదక్షిణ ఒక్కసారి చేస్తే తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో మూడుసార్లు గిరిప్రదక్షిణ చేసినట్లు అవుతుందని పురాణాలు విశ్లేషకులు చెబుతున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఏ ఒక్కరూ కూడా ఎలాంటి ఇబ్బంది పడకుండా మంచినీళ్లు మజ్జిగ ఉపాహారంగా ఆరోగ్యకరమైన ఫలహారం భక్తులకు అందించే కొందరు ఇక్కడికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని సేవాభావంతో భక్తి భావంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. కాగా ఈ గిరిప్రదక్షిణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవస్థానం వారు ఈ ప్రాంత శివ భక్తులు కోరుతున్నారు.